





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 10+4 వెల : 6.50






గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 19 జనవరి, 2024న మధ్యాహ్నం 3 గంటలకు సామాజిక సమతా సంకల్పసభలో పాల్గొని, సాయంత్రం 6 గంటలకు స్వరాజ్ మైదానంలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 206 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




మ్యూజికల్ ఫౌంటెన్ & ఉద్యానవనం




అంబేద్కర్ జీవిత విశేషాలతో 36 కుడ్య చిత్రాలు




అంబేద్కర్ చైత్య మ్యూజియం

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రత్యేకతలు

- డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎత్తు 125 అడుగులు
- కింద పీఠం (పెడస్టల్) ఎత్తు 81 అడుగులు
- పెడస్టల్ సైజు 3,481 చదరపు అడుగులు
- పెడస్టల్ తో కలిపి విగ్రహం మొత్తం ఎత్తు 206 అడుగులు
- పెడస్టల్ లో జీ+2తో గదుల నిర్మాణం
- బౌద్ధ వాస్తు శిల్పకళలోని కాలచక్ర మహా మండల డిజైన్ తో పీఠం ఏర్పాటు..
- పీఠం (పెడస్టల్) మొత్తం జీ+2 ఐసాసిలెస్, ట్రెపీజియం ఆకారంలో ఆర్సీసీ నిర్మాణం..
- రాజస్థాన్ పింక్ శాండ్ స్టోన్ తాపడంతో పెడస్టల్ నిర్మాణం..

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ ప్రత్యేకతలు


- రూ. 404 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా స్వరాజ్ మైదాన్ ను తీర్చిదిద్దిన జగనన్న ప్రభుత్వం
- 18.81 ఎకరాల స్వరాజ్ మైదానంలో ఆహ్లాదకరమైన ఉద్యానవనం..
- పర్యాటకులను ఆకర్షించేలా, అంబేద్కర్ జీవిత విశేషాలు తెలియచేసి వారి ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్..
- డా. అంబేద్కర్ గారి జీవిత విశేషాలను వివరించే కుడ్య చిత్రాలతో కూడిన కొలనేడ్..
- 2వేల మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్..
- 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టు..
- చిన్నారులు ఆడుకోవటానికి ప్లే ఏరియా..
- స్మృతివనం ఆవరణలో మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్లు, స్మృతివనం చుట్టూ ఉదయం, సాయంకాల వేళల్లో వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ చేసుకునేలా ప్రత్యేక మార్గాలు..




కాలచక్ర మహా మండపం



విహార ఆంఫి థియేటర్



14' ఎత్తు x 22' పొడవు నెమలి ఆకృతి



జీవ కళ ఉట్టిపడే మైనపు విగ్రహాలు

**జగనన్న ప్రభుత్వంలో సామాజిక సాధికారత ఒక నినాదం కాదు, అది రాష్ట్ర ప్రభుత్వ విధానం ..**

డా. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాలు
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 10+4 వెల : 6.50


భూగర్భ జలగణన అధికారిపై హత్యాయత్నం 6లో

అయోధ్యకు లక్ష చిన్న లడ్డూలు
350 బాక్సుల్లో తరలింపు

## శ్రీరాముని పాదాల చెంత సిరిసిల్ల బంగారు చీరె



చీరను పరిశీలిస్తున్న ఎంపి బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త :** నేత కళాకారుడు తయారు చేసిన బంగారు చీరెను అయోధ్య శ్రీరాముని పాదాల చెంత ఉంచనున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నేత కళాకారుడు హరిప్రసాద్ తయారు చేసిన బంగారు చీరెను ఈ నెల 26న దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడికి అందించనున్నారు. ప్రధాని చేతుల మీదుగా రాముడి పాదాల చెంత చీరెను ఉంచనున్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గురువారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని హరిప్రసాద్ నివాసానికి వెళ్ళారు. హరిప్రసాద్ స్వయంగా రూపొందించిన బంగారు చీరెను పరిశీలించారు. శ్రీరాముడి చిత్రంతో పాటు రామాయణ ఇతి వృత్తాన్ని తెలియజేసే చిత్రాలను సైతం చీరెలో పొందుపర్చడం విశేషం, ఎనిమిది గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండితో తయారు చేసిన చీర అందరినీ అబ్బురపరుస్తోంది. చీరెను అద్భుతంగా తయారు చేసిన హరిప్రసాద్‌ను ఈ సందర్భంగా బండి సంజయ్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సిరిసిల్ల నేత కళాకారుడు హరిప్రసాద్ స్వయంగా తయారు చేసిన బంగారు చీరె బాగుందన్నారు. గతంలో అగ్గిపెట్టెలో చీరె ఉంచిన చరిత్ర సిరిసిల్లకు ఉందన్నారు. ఇంతటి గొప్ప కళా నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి రాణిరుద్రమ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ మహాశిల్పం

## అంబేద్కర్ మహాశిల్పం నేడే ఆవిష్కరణ

● జాతికి అంకితం చేయనున్న సిఎం జగన్ ● 18 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనం ● రూ. 404 కోట్ల వ్యయంతో నిర్మించిన మహావిగ్రహం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ స్వరాజ్యమైదానంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన భారత రాజ్యాంగ రచన రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంశ్య విగ్రహాన్ని శుక్రవారం సిఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో ఈ విగ్రహాన్ని నిర్మించారు.మొత్తం రూ.404 కోట్లతో 18.81 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దారు.ఈ విగ్రహం ఎత్తు 125 అడుగులు, కింద ≫7

## పేదల ఇళ్ల నిర్మాణానికి వడ్డీ చెల్లింపులు

### లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 46.9 కోట్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ జమ

### 22 లక్షల ఇళ్లలో 8.6 లక్షలు పూర్తి

### అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం: సిఎం జగన్



గురువారం తాడేపల్లిలో ఇళ్ల నిర్మాణ రుణ లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా వారికంటూ కొంత ఆస్తిని ఇవ్వగలిగామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదలందరికి ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేస్తున్న అడుగులు విజయ పథంలో సాగుతున్నాయన్నారు. అడ్డంకులు, అవాంతరాలు పెట్టేందుకు ఎందరో ప్రయత్నించారని, అయినప్పటికి ధర్మం విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదింటి అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా వారికి సొంతింటి కలను నెరవేర్చే దిశలో సిఎం జగన్ నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేసారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్ధిక సాయం చేయడంతో పాటు రాయితీపై సామాగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్దిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీనికూడా రీఎంబర్స్‌మెంట్ చేస్తున్నారు. తాజాగా వడ్డీ రాయితీకి అర్హులైన లబ్దిదారులకు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లింపు చేసారు.ప్రతి ఆరునెలలకు ఒక సారి జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమచేసారు.
ఇళ్ల నిర్మాణ రుణ లబ్దిదారులకు వడ్డీ రీఎంబర్సుమెంటు మొత్తానికి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.12.77లక్షలమంది లబ్దిదారులకు పావలా వడ్డీ రుణాలను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించింది.ఇందులో వాయిదా మీరకుండా 4.07లక్షల మంది రుణం చెల్లింపు చేసారు.వారికి వడ్డీ రీఎంబర్స్‌మెంట్ మొత్తం రూ. 46.9 కోట్లు ఇవాళ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మొత్తాలను లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు.
ఈ కార్యక్రమానికి ముందు వర్చువల్‌గా ≫7

## అధికారంలోకి రాగానే భూరక్షణ చట్టం రద్దు

### సర్వేలన్నీ టిడిపి-జనసేన కూటమికే అనుకూలం: టిడిపి అధినేత చంద్రబాబు



గురువారం గుడివాడలో ఎన్టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చంద్రబాబు

**గుడివాడ జనవరి 18 ప్రభాత వార్త :** తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూరక్షణ చట్టం రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ భూరక్షణ చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) ఈ భూరక్షణ చట్టం వాస్తవానికి భూ భక్షణ చట్టం అని ఆయన విమర్శించారు. కృష్ణాజిల్లా గుడివాడలో తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ అనాలోచిత చర్యలపై విరుచుకుని పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూరక్షణ చట్టం పేరుతో పేదల భూములను దోచుకోవాలని పథకం పన్నారు. జగన్ నీ బిడ్డనంటుప్రచారం చేస్తున్నారని నిజానికి రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని, తడిగుడ్డతో గొంతులు కోసే రకం అని విమర్శించారు. బాబాయిని చంపి చెల్లెలపై కేసు పెటినఘనుడు అన్నారు. కోడి కత్తి కేసులో దళితుడైన శ్రీనుని ఐదేళ్లుగా జైల్లో పెట్టాడన్నారు. జగనన్న బాణం అంటూ తిరిగిన చెల్లికి ఆస్తిలో హక్కు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడని విమర్శించారు.
విశ్వసనీయతపై జగన్ మాట్లాడటం విడ్డూరంగా వుందని మద్యపాన నిషేధం చేస్తామంటూ ప్రచారంచేసి ఆశాఖపై రూ.36వేల కోట్లు అప్పుతెచ్చిన మోసగాడని ఆరోపించారు. జాబ్ క్యాలండ్, డీయస్సీ ప్రకటించకుండా యువతను మోసం చేశారాన్నరు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచానికి అనుసంధానం చేసి వర్క్ ఫ్రమ్ హోంని నడుపుతామని ప్రకటించారు. ప్రపంచంలో అన్నీ కంపెనీలను ఇక్కడికి తెచ్చి యువతకు ఉపాధి కల్పింస్తామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం రాతియుగంలోకి వెళ్లిందని రూ.13 లక్షల కోట్లు అప్పుతెచ్చి ఒక్కొక్క కుటుంబంపై రూ.4 నుంచి రూ.6 లక్షల భారం వేశారన్నారు. సంపద టిడిపి సృష్టిస్తే వైఎస్సార్సీ లూటి ≫7



## రామమందిరంపై పోస్టల్ స్టాంపు విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ గురువారం రామ మందిరంపై స్మారక పోస్టల్ స్టాంప్‌లను విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరి మాతపై మొత్తం ఆరు స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ≫7

అయోధ్య విశేషాలు 5లో

## హోంమంత్రి తానేటి వనిత గోపాలపురానికి మార్పు

### నాలుగో జాబితా విడుదల చేసిన వైఎస్సార్సీ

### మరి కొందరు ఇన్‌చార్జీలను మార్చిన పార్టీ

### వివరాలు వెల్లడించిన మంత్రి బొత్స, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల



**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ కసరత్తు,,నేతల చర్చల అనంతరం వైఎస్సార్సీ మరి కొన్ని స్థానాలకు ఇన్‌చార్జీలను మార్పు చేసింది. అభ్యర్ధుల మార్పులు,చేర్పుల అనంతరం నాలుగవ విడుదత జాబితాను ముఖ్య మంత్రి కార్యాలయం వద్ద మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.ఒక పార్లమెంటు స్థానానికి, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జీల వివరాలను జాబితాల్లో తెలిపారు.ప్రాంతీయ సమన్వయకర్తలు, ముఖ్యనేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.
మొదటి జాబితాలో 11 ,రెండో జాబితాలో 27, మూడో జాబితాలో 21 స్థానాలకు ఇన్‌చార్జీలను ప్రకటించారు.ఈ జాబితాలో హోం మంత్రి తానేటి వనితకు గోపాలపురం(ఎస్‌సీ) నియోజకవర్గానికి స్థాన చలనం చేసారు. జెడీ నెల్లూరు(ఎస్సీ) స్థానానికి ఎన్.రెడ్డప్ప,శింగనమల(ఎస్సీ) నియోజకవర్గానికి ఎం.వీరాంజనేయులును, ఇటీవలే టిడిపి నుంచి వైకాంగ్రెస్‌లోకి వచ్చిన మాజీ ఎంఎల్‌ఏ నల్లగట్ల స్వామిదాసుకు తిరువూరు(ఎస్సీ),. కొవ్వూరు (ఎస్సీ) నియోజకవర్గానికి తలారి వెంకట్రావు, నంది కొట్కూరు(ఎస్సీ) నియోజకవర్గానికి సుధీర్ ధార, మడకశిర(ఎస్సీ) నియోజకవర్గానికి ఈర లక్కప్ప,కనిగిరి నియోజకవర్గానికి దద్దాల నారాయణ యాదవ్,చిత్తూరు పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గానికి కె.నారాయణస్వామిని ఇన్‌చార్జీలుగా నియమించారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు

### రేపు అన్ని జిల్లాలలో రాస్తారోకోలు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజు కొనసాగింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీల సమావేశాన్ని బుధవారం విజయవాడలో నిర్వహించారు. అంగన్‌వాడీల నిరవధిక దీక్షలకు సంఘీభావంగా 20న అన్ని జిల్లాల్లో గంట పాటు రాస్తారోకోలు నిర్వహించాలని నిర్ణయం. సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసారు. నోటీసులకు అంగన్వాడీలు లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదంటూ షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను పార్వతీపురం మన్యం జిల్లాలోని అంగన్వాడీలు ఐసీడీఎస్ కార్యాలయాలలో అందించారు. అయితే కొన్ని చోట్ల సీడీపీవోలు ఆ పత్రాలను స్వీకరించలేదు. దీంతో అంగన్వాడీలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. గురువారం ఐసిడీఎస్ కార్యాలయాలకు తమ సమాధాన పత్రాలను అతికిస్తామని స్పష్టం చేశారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఎస్మా, నోటీసులకు భయపడేది లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్కారు దిగొచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు.అనంతపురం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపైనే వంటా వార్పు నిర్వహించారు. వందలాది మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులు ఎండలో రోడ్డుపైనే కూర్చొని భోజనాలు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో అంగన్వాడీల సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. పుట్టపరినత హనుమాన్ సర్కిల్ నుంచి సీడీపీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళంలోని జ్యోతిబాపూలే పార్కు వదనద అంగన్వాడీలు ప్రభుత్వ నిర్లక్ష్య ≫7

## సుస్థిర అభివృద్ధి, లక్ష్యసాధనకోసం శ్రేష్ఠమైన వ్యూహాలు అమలు

### ఆరోగ్యకరమైన గ్రామంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్



గురువారం పద్మావతి వర్సిటీలో జాతీయవర్క్‌షాప్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

**తిరుపతిరూరల్, జనవరి 18 ప్రభాతవార్త:** సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించటానికి శ్రేష్ఠమైన విధి విధానాలు అమలు చేయడంతో పాటు ఉత్తమ పద్దతుల అమలకై వినూత్న విధానాలను అవలంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు, కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ సూచించారు. భారత పంచాయత్‌రాజ్ మంత్రిత్వ శాఖ సూచనల మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ఆరోగ్యకరమైన గ్రామం అనే అంశంపై మూడురోజుల జాతీయ వర్క్‌షాపును గురువారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి ప్రారంభించారు. ఆరోగ్యకరమైన గ్రామం...సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకైఅవలంభించాల్సిన శ్రేష్టమైన వ్యూహాలు, ఉత్తమ పద్దతులు అమలు చేయడమే జాతీయ వర్క్‌షాపు లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్త ఏర్పాటుతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజులలో సర్పంచ్‌లు సలహాలు ఇచ్చేలా ఉండాలన్నారు. భారతదేశంలో పంచాయతీ రాజ్ అభివృద్ధిలో సర్పంచ్ కీలక వ్యక్తి అని అన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం కూడా అన్నారు. గ్రామ సర్పంచ్‌లలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలని, ≫7

## స్కిల్ స్కామ్ కేసు 23కు వాయిదా

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఎసిబి కోర్టులో మరోసారి స్కిల్ డెవలప్‌మెంటు కేసు విచారణకు వచ్చింది. కోర్టులో విచారణ సందర్భంగా, అప్రూవల్‌గా మారిన నిందితుడు సిరీష్ చంద్రకాంత్ షానువిచారించే క్రమంలో కేసుకు సంబంధించి ఇప్పటికే డాక్యుమెంట్స్‌ను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు అడిగారు. సిఐడి కోర్టులో సమర్పించిన డాక్యుమెంట్స్‌కు సంబంధించిన దానిపై పిటిషన్ దాఖలు చేయాలని చంద్రబాబు తరుపున న్యాయవాదులకు ఎసిబి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు సిరీష్ చంద్రకాంత్‌షా స్టేట్‌మెంట్ రికార్డును ఎసిబి కోర్టు వాయిదా వేసింది, నారా చంద్రబాబునాయుడు తరపున లాయర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల23వ తేదికి కోర్టు వాయిదా వేసింది.

మునిగిన పడవ 7లో
గుజరాత్‌లో ఘోర ప్రమాదం, 8 మంది విద్యార్థులు మృతి

వార్త

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

- గురునానక్

# వన్యప్రాణులకు ఏదీ రక్షణ?


అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, అడవిపందులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్లకార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇలా తమ పంటలకు, ప్రాణాలకు హాని కల్పిస్తున్న వన్య ప్రాణులను ఏదో రకంగా మట్టుపెడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాలో రాయలసీమ చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకు వస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంటు తీగలు పెట్టి చంపు తున్నారు. ఇది రానురాను పెరిగిపోతున్నది. గతవారంలో ఆదిలాబాద్ జిల్లాలో రెండు పెద్దపులులు మృతిచెందిన కేసుకు సంబంధించి నలుగురు అధికారులను బుధవారం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విష ప్రయోగం ద్వారా పులిని మట్టు పెట్టారని ఆధారాలు లభించడంతో కొందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అడవుల విధ్వంసం యధేచ్ఛగా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎర్రచందనం కోసం రాయ లసీమలోని కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలకు లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లింగ్ వెనుక ఉన్న బడా వ్యాపారులను అరెస్టు చేసినా ఇది ఆగడం లేదు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలో శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణాలు ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్ష శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఏదో ఒక రూపంలో ఏదో ఒకమార్గంలో విదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు కొత్త వ్యూహాలను అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రత కట్టుదిట్టం చేశారు. ఆ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మంది కూలీలు చనిపోయారు. అయినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు. టేకు, ఇతర విలువైన వృక్ష సంపద తరలిపోతున్నది. అటు స్మగ్లర్లు, పదఘట్టనలు, ఇటు అడవుల విధ్వంసంతో ఆ ప్రాంతాలు అతలాకుతలమైపోతున్నాయి. దీంతో వన్యప్రాణులకు ఆహారం సంగతి అటుంచి తలదాచుకునేందుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారి ప్రభావంతో ఆ ఏరియాలకు స్మగ్లర్ల కదలికలు కొంత తగ్గినా మళ్లీ ఇప్పుడు పుంజుకున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల వేట నిరాటంకంగా జరుగుతున్నట్లు చెప్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకు పైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందనే ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే దేశంలో వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఆ ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు. పులుల సంఖ్య అంతగా పెరగడం లేదు. ఒకపక్క అడవులు తగ్గిపోవడం మరొక పక్క విజృంభించిన విష ప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలించడం లేదు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింతగా సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



## చిన్నదేశం పెద్ద సవాల్

జనవరి 9న భూటాన్ జాతీయ అసెంబ్లీకి జరిగిన తుది దశ ఎన్నికల్లో షేరింగ్ టోబ్గే నాయకత్వంలోని పీపుల్ డెమోక్రటిక్ పార్టీ 47సీట్లకుగాను 20సీట్లు కైవసం చేసుకొని ఘన విజయం సాధించడం జరిగింది. ప్రపంచంలో అత్యధికజనాభా కలిగిన భారత్, చైనా మధ్యలో 14,824 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన చిన్నదేశం భూటాన్ తన ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టయినా పర్యాటక రంగం కరోనా వలన మందగించడంతో ఆ దేశ ఆర్థిక వృద్ధి గణనీయంగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత ఐదు సంవత్సరాల్లో భూటాన్ ఆర్థిక వృద్ధి రేటు 1.7 శాతం. దీంతో ఆ దేశం నిరుద్యోగ శాతం 29గా నమోదైంది. స్థూలదేశీయ ఉత్పత్తికంటే స్థూలదేశీయ సంతోషానికే పెద్దపీటవేసే భూటాన్ రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా 2008లో రూపాంతరం చెందింది.

-సాయి సృజన్, పాలకుర్తి

## డాక్టరేట్‌లకు ఉపాధి!

తెలంగాణ రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పిహెచ్‌డి పట్టా పొందిన నిరుద్యోగులను గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖలలో కాంట్రాక్టు విధానంలో లేదా దినసరి కూలీలుగా అయినాకూడా ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. చాలా మంది ఉపాధి కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుంది. ప్రభుత్వ ముఖ్యశాఖలైన గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, ప్రభుత్వంప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలుకు వాటిని ప్రచారం చేయడానికి లబ్ధిదారుల ఎంపిక నిధుల విడుదల వంటి అంశాలను పరిశీలించడం ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడం వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగామ

## దారి దీపాలు

చాలా చోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండడం చూస్తుంటాం. విద్యుత్, నీరు, ఆహారం, డబ్బులు ఏదీ అవసరానికి మించి వాడరాదు. దుబారాకు చరమగీతం పాడాలి. ఇలాచేయడంవల్ల పుడమి తల్లి కూడా సంతోషిస్తుంది. తద్వారా ముందు తరానికి దారిదీపాలవుతాయి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

## చైనా వలలో మాల్దీవులు

ప్రపంచం అంతా మనలను చూస్తున్న వేళ భారత విదేశాంగ విధానంలో మాలదీవులతో ఒక చిక్కొచ్చిపడింది. మాలదీవులలో చైనా అనుకూల వైఖరి అవలంబించే పార్టీ అధికారంలోకి వచ్చి చైనా ప్రతిపాదించిన వన్‌బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టు వలలో పడి ఒక శ్రీలంక, పాకిస్థాన్‌లాగా మారడానికి సిద్ధంగా ఉంది. కరోనా సమయంలో ప్రపంచదేశాలకు కరోనా టీకా సరఫరా చేసి భారత్ తన పేరు ప్రతిష్టలు పెంచుకుంటే మాలదీవులు మాత్రం వద్దుపొమ్మని అంటుంది. దాని పర్యవసానాలు మొన్న జరిగిన మేయర్ ఎన్నికల గుణపాఠంతో నేర్చుకుంటారో లేదా తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని చేతులు కాల్చుకుంటుందో కాలమే సమాధానం చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ

## అసలు సమస్యలు పట్టించుకోండి

శిలలు, శిల్పాలు పాతకాలపు కమ్యూనికేషన్ సాధనాలు ప్రచార సాధనాలు. ఆధునిక యుగంలో వాటి అవసరం లేనేలేదు. నిజంగా శ్రీరాముడు గొప్పవాడు. అంబేద్కర్ గొప్పవాడు. అలాగని వారి విగ్రహాలు విపరీతంగా కట్టి వాటి ప్రతిష్ట కోసం వాటి ఉత్సవాల కోసం నోములు చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజల్లో ఏమీ ఆలోచించకుండా సమస్యల్ని చెప్పనీయకుండా మైండ్ డైవర్ట్ చేస్తూ అసలే అంతంత మాత్రంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు 19వ తారీఖున 22వ తారీఖున ప్రకటించడం అంత మంచిదికాదు. శ్రీరాముడు భావజాలం ఉన్న తెలుగు పాఠాలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిగొప్పదైన భారత రాజ్యాంగం గురించి పాఠ్యాంశంగా ఇంగ్లీష్ మీడియంలో తెలుగు మీడియంలో కేజి నుండి పిజి వరకు ప్రవేశపెట్టి నూటికి నూరు మార్కులు వచ్చేలా చేయాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి పోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చేనేత కార్మికులలో నైపుణ్యాన్ని పెంచాలి

**మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళి విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధిచేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది.**

**చిలగాని జనార్ధన్**

మారుతోన్న కాలానుగుణంగా రాష్ట్రంలో చేనేత, పవర్ లూమ్ పరిశ్రమల్లో మార్పు రావడంలేదు. అధునాతన శిక్షణ ఉత్పత్తులు, మార్కెటింగ్, ఇతర సౌకర్యాలేవీ కల్పించడం లేదు. అల్పకాలికంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోవడం మినహా ఇప్పటివరకు దీర్ఘకాలిక ప్రణాళిక, అందుకు తగ్గచర్యలు తీసుకున్న దాఖలాలేవీ లేవు. ప్రచార ఆర్భాటాలకోసం పరిశ్రమలు నెల కొల్పుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మినహా క్షేత్రస్థాయిలో పరిశ్రమల అభివృద్ధి తద్వారా సాధించిన ప్రగతి ఏమీ లేదు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుమారు 15వేల మందికిపైగా కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పాలిస్టర్ బట్టకు ప్రసుత్త మార్కెట్లో డిమాండ్ లేకపోవడం, ఇప్పటివరకు నేసిన వస్త్రాలు అమ్ముడుపోకపోవడంతో ఉత్పత్తి నిలిపివేశారు. దీనికితోడు గత బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు సుమారు రూ. 250 కోట్లు ప్రభుత్వం నుండి రాకపోవడంతో చిన్న, మధ్యతరహా వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కొద్దికాలం క్రితం ఇక్కడి టెక్స్‌టైల్ పార్కులో ఇదే సంక్షోభం ఎదురైతే ఆర్వీఎం వస్త్రాల ఉత్పత్తికి ఆదేశాలిచ్చింది ప్రభుత్వం. దీని వల్ల కొద్ది మందికి మాత్రమే పని దొరుకుతుంది. కాగా సిరిసిల్లలో 90 శాతం వరకు ఉత్పత్తిచేసే పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి కార్మికులకు పూర్తి స్థాయిలో పనిలేకుండాపోయింది. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమసంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసుకోవడంతో, సిరిసిల్ల పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడం లేదు. మహారాష్ట్రలోని మాలేగాంలో తక్కువ ధరకు పాలిస్టర్ వస్త్రాలు లభిస్తున్నాయి. హైదరాబాద్ తదితర బడా వ్యాపారవేత్తలు అక్కడి నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35 కోట్లకుపైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. ఒకవైపు కొనుగోళ్లు జరగక, మరోవైపు తెలంగాణ సర్కారు నుండి వస్త్రాల ఆర్డర్స్ లేకపోవడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభం లోనికి నెట్టివేయబడింది. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చేసే చీరల ఉత్పత్తిపై సిరిసిల్ల కార్మికులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సుమారు కోటివరకు చీరల ఉత్పత్తిలో 12వేల మంది ఇక్కడి కార్మికులకు ఐదు నెలలపాటు ఉపాధి పొందుతున్నారు. ఇందుకు గత ప్రభుత్వం మూడు వందల కోట్ల వరకు ఖర్చు చేస్తుంది. వీటితోపాటు క్రిస్మస్, రంజాన్ పండుగలకూ ఆయా సామాజిక వర్గాలకు దుస్తులు పంపిణీ చేసేది సర్కారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగిస్తుందా? లేక రద్దు చేస్తుందా అనేది తేలాల్సి ఉంది.



ఇక్కడి కార్మికులకు ఐదు నెలల వరకు ఉపాధి మినహా, ఈ చీరల వినియోగం శూన్యమనే విమర్శలున్నాయి. గతంలో జనవరిలో ఆర్డర్ ఇచ్చి, మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించే ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ పరిస్థితుల్లో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సాహసిస్తుందా అనే సందేహాలువ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో టెక్స్‌టైల్ తయారీలో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి2017లో అప్పటిప్రభుత్వం 1,190 ఎకరాల్లో పత్తిని పండించే వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుకుశ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. దీని పెట్టుబడి సామర్థ్యం రూ.11,586 కోట్లుగా నిర్ణయించింది. ఇందుకోసం 3,400 కోట్లు పెట్టుబడితో దాదాపు 23,800 ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దేశ, విదేశాలకు చెందిన 22 మంది పారిశ్రామికులతో ఒప్పందం చేసుకున్నట్లు ప్రకటించింది గత సర్కారు. కాని కార్యాచరణకు నోచుకోలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017-18 సంవత్సరంలో 59.26 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఆపెరల్ పార్కు 88.74 ఎకరాలలో వీవింగ్ పార్కుకు శ్రీకారం చుట్టింది అప్పటి ప్రభుత్వం. ఇక్కడ కూడా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం పెట్టుకుంది. అయితే ఇవేమీ పూర్తికాకపోవడంతో లక్ష్యం నెరవేరలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటి పూర్తికి ఏం చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తినెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కుటీర పరిశ్రమగా చేనేత ఉండేది. అనేక కారణాలవల్ల ఈ పరిశ్రమ కుంచించుకుపోతుంది. ఇందులో నుండి ఇతర రంగాలకు వలసలు పెరుగుతుండగా కొత్తగా ఎవరూ ఇందులోకి వచ్చేందుకు సాహసించడం లేదు. చేనేత సహకార సంఘాలు కొంత బలంగా ఉన్నప్పటికీ మార్కెట్ పోటీని తట్టుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, బీమా లాంటి పథకాలు అమలు చేసినా, తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలేవీ ఇవ్వడం లేదు. 2017లో నేతన్నకు చేయూత స్కీమ్‌ను ప్రవేశపెట్టి అప్పటి సర్కార్ 2023 వరకు కొనసాగించింది. చేనేత కార్మికుడి ఉత్పత్తి వేతనంలో ఎనిమిది శాతం బ్యాంకులో జమచేస్తే రాష్ట్రప్రభుత్వం 16శాతం జమ చేస్తుంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.56.71 కోట్లు విడుదల చేసింది. దీంతోపాటు 36వేల మంది నేతన్నలకు ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను అమలు చేసింది. అనేక పథకాలు రూపొందించి అమలు చేసినా, శాశ్వత ప్రాతిపదికన లబ్ధిచేకూరడం లేదు. ఇందుకు మూస ధోరణి వస్త్రోత్పత్తులే ఇందుకు కారణంగా చెప్పాల్సి వస్తుంది. మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళీ విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్‌ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది. ●

# మన విద్యావిధానంలో మార్పు రావాలి

**ఎన్.సీతారామయ్య**

ఎంతో వెలుగుల భవితవ్యాన్ని చూడాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా జీవితాలను ముగించుకోవడం అత్యంత బాధాకరం. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, కార్పొరేట్‌కు పట్టంకట్టి, సమిష్టి భావన స్థానే వ్యక్తివాదానికి పాదులు తీసిన పరిణామాల అన్నింటి పర్యవసానమే ఇది. కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఓ విద్యార్థి ఆత్మహత్యకుపాల్పడింది. దానికి కొద్దిరోజుల ముందు ఢిల్లీలో ఐఐటి విద్యార్థి రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు. నీట్, ఐఐటి వంటి కోర్సుల్లో సీట్ల కోసం శిక్షణ ఇచ్చే రాజస్థాన్‌లోని కోటా కోచింగ్ సెంటర్లలో ఆత్మహత్యలు పరిపాటి అయ్యాయి. ఒక్క 2023లోనే అక్కడ 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి)సమాచారం ప్రకారం 2022 లో దేశం మొత్తం మీద 13,044 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. నవ్వుతూ తుళ్లుతూ చదువుల పర్వాన్ని సాగించాల్సిన తరుణం నేటి తరం విద్యార్థులకు ఎందుకని చీకటి కుహరంగా మారుతుంది. ఇరవైయేళ్ల క్రితం ఇంతగా లేని ఆత్మహత్యలు ఇప్పుడెందుకు యేడాదికి వెయ్యికి పైబడి చోటు చేసుకుంటున్నాయి. దేశంలో వేళ్లూనుకున్న నయా ఉదారవాద ఆర్థికవిధానాలు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి. సమాజ ఉత్థాన పతనాలను చరిత్ర ఆటుపోట్లను వివరించి, ఆత్మస్థైర్యాన్ని పెంచే సామాజిక శాస్త్రాల బోధన అవసరమే లేదని తేల్చిపడేశాయి. తీవ్రమైన పోటీ, ఒత్తిడి గొప్ప ఫలితాలను ఇస్తాయన్న యాంత్రిక ధోరణిని విద్యార్థులపై మోపాయి. దీనికి తోడు సందట్లో సడేమియాలా జొరబడుతున్న విద్య కాషాయీకరణ విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని నిర్వీర్యం చేస్తోంది. నవోత్తేజంతో ఉరకలు వేయాల్సిన విద్యార్థిలోకం వీటన్నిటి మూలంగా నిస్తేజితమవుతోంది. ఒత్తిడిని తట్టుకోలేని, వైఫల్యాన్ని అంగీకరించలేని నీరసనగళంగా మారుతోంది. కోటాలో ఆత్మహత్యల నేపథ్యంలో నియమించిన భవానీసింగ్ దేథా కమిటీ కూడా అదే విషయాన్ని నొక్కి వక్కాణించింది. సమాజంలో చదువులు ఎప్పటి నుంచో



ఉన్నప్పటికీ ఈ ఇరవై ఏళ్లలోనే ఇలాంటి విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని లోతుగా విశ్లేషిస్తే విద్య, వైద్యం తదితర రంగాలకు నూతన ఆర్థిక విధానాలు చేసిన చేటు ఏమిటో అర్థమవుతుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా విస్తరించే అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ కార్పొరేట్ చదువులతోనే భవిష్యత్తు వెలిగిపోతుంది అన్న భావనను పెంపొందించడం గడిచిన మూడు దశాబ్దాల్లో విపరీతంగా జరిగిపోయింది. లక్షలు పోసి పిల్లలను చదివిస్తున్న సగటు మధ్యతరగతి కుటుంబాల ఆకాంక్షలు పిల్లల మీద క్షణక్షణం ఒత్తిడిని రాజేస్తున్నాయి. దీనికితోడు అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిల్లలను నిరంతర ఒత్తిడితో బలి చేయడం తప్ప ఎక్కడా ఉత్తేజాన్నిచ్చే ఆటపాటల జాడ లేదు. సాధించి తీరాలనే పోటీ ఉపదేశాలు తప్ప వినోద వికాసాలకు విలువలేదు. మార్కులూ ర్యాంకుల లెక్కలతోనే విద్యాసంస్థల మూలమూలలూ పిక్కటిల్లుతున్నాయి. ఇలాంటి ఊపిరి సలపని పీడన వాతావరణంలో నిర్దేశిత లక్ష్యాలను చేరలేదనో, చేరలేమనో విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. బతకటానికి అనేక దారులు, అవకాశాలు ఉన్నాయన్న భరోసా, సాంత్వన వారికి లభించకుండా పోతోంది. ఈ అసహజ అమానవీయ చదువుల చిత్రాన్ని సమర్పించిన ఉదారవాద ఆర్థికవిధానాల చట్రాన్ని బద్దలుకొట్టాలి. అప్పుడే ఊపిరి సలపని చదువుల నుంచి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం లభిస్తుంది. దీనికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి యువజన సంఘాలూ, మేధావులూ పూనుకోవాలి. ప్రభుత్వాలు తక్షణం స్పందించి, ఇప్పటివరకూ వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలి. ఆటలూ, పాటలతో కూడిన చదువు, తలకు, తనకూ బరువు కాని చదువూ విద్యార్థికి అందించాలి. పిల్లల శక్తిని, ఆసక్తిని అంచనా వేసి, తదనుగుణమైన విద్యనే అందించడానికి తల్లిదండ్రుల వైపు నుంచీ ప్రయత్నం జరగాలి. గొప్ప గొప్ప చదువులు, స్థానాలూ, సాధనలూ అవసరమైనవే. కానీ జీవితం వాటన్నింటికన్నా ముఖ్యమైనది. అందుకనే మన విద్యావ్యవస్థను ఆమూలాంగ్రం పునర్నిర్మించుకోవాలి. చావులూ, సంక్షోభాలూ లేని చదువులు నేటి విద్యార్థులకు అందుబాటులోకి రావాలి. దానికి తగ్గట్టుగా విద్య విధానం మార్పు రావాలి. తల్లిదండ్రుల తీరుమారాలి. ●

# డిజిటలైజేషన్‌తో ఎల్‌ఐసి వృద్ధి సాధించేనా?

**జి. కిషోర్ కుమార్**

దేశీయ పొదుపును ప్రోత్సహించడానికి, ప్రజల పొదుపుకు భద్రత కల్పించడానికి, జీవిత బీమా సౌకర్యాన్ని ఒక సామాజిక బాధ్యతగా, ప్రభుత్వం తరపున సావెరిన్ గ్యారెంటీ ఇచ్చి ప్రీమియం రూపంలో పొదుపును సమీకరించడానికి, ప్రైవేట్ వ్యక్తుల మోసాలబారి నుండి ప్రజల సొమ్మును పరిరక్షించడానికి జీవిత బీమా రంగ జాతీయికరణ స్వాతంత్ర్యానంతరం ఆర్థికరంగంలో ఒక ప్రధానమైన మైలురాయి. ప్రభుత్వం జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని బలహీనపరిచే చర్యలకు ఉపక్రమిస్తున్న ప్రస్తుత తరుణంలో, జీవిత బీమా పరిశ్రమను జాతీయికరణ చేయవలసి వచ్చిన పరిస్థితుల నేపథ్యాన్ని చర్చించాల్సిన అవశ్యకత ఉంది. జనవరి 19వ తేదీన జీవిత బీమా రంగ జాతీయికరణ దినోత్సవంగా భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ఆర్థిక రంగంలో నిర్వహించిన కీలకపాత్ర గుర్తుచేసుకోవడం ఎంతైనా ముదావహం. 19 జనవరి దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, మరీ ముఖ్యంగా భారతీయ జీవిత బీమా వ్యాపార రంగంలోను కీలకమైన రోజు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజల వద్ద నుండి ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన రోజు. భారతదేశ జీవిత బీమా వ్యాపారాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్న రోజు జనవరి 19, 1956 నుండి ఇప్పటివరకు ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాలను సాధించడంలో ఎల్‌ఐసి కృతకృత్యమైనది. సెప్టెంబర్ 1, 1956న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గత 67 సంవత్సరాలుగా జాతీయాకరణ లక్ష్యసాధన ద్వారా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచింది. 31, మార్చి 2023 నాటికి దేశ ఆర్థిక రంగాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్‌ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగానూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు, బ్రిడ్జిలు, రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు. టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం. 1956లో కేవలం ఐదు కోట్ల పెట్టుబడితో ప్రారంభమై అనంతరం 2011లో ఇన్సూ రెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ



నేడు జీవిత బీమా సంస్థ జాతీయికరణ దినోత్సవం

నియమాల ప్రకారం 100 కోట్ల పెట్టుబడిగా మార్పు చేసుకుంది. ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనేలక్ష్యంతో ప్రారంభమైన ఎల్‌ఐసి దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా వ్యక్తిగత గ్రూపు ఇన్సూరెన్స్ పాలసీదారులను కలిగి ఉంది. 95 శాతం సర్ప్లస్‌ను పాలసీదారులకు బోనస్‌గా ప్రకటిస్తూ మిగిలిన ఐదు శాతాన్ని గవర్నమెంట్‌కు డివిడెండ్‌గా ఇస్తూ, పరస్పర సహకార స్ఫూర్తితో ఆరు దశాబ్దాలపైగా ప్రజలకు భరోసాను ఇచ్చింది. ఎల్‌ఐసి 45,50,571.73 కోట్ల రూపాయల ఆస్తుల విలువను, 40,81,326.41కోట్ల లైఫ్ ఫండ్‌ను కలిగి ఉంది. ఇది అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల జిడిపి కన్నా ఎక్కువ. ఎల్‌ఐసి ప్రతి సంవత్సరం సుమారు ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను దేశ ఆర్థికాభివృద్ధికి అందిస్తున్నది. 31.03.2023 నాటికి ఎల్‌ఐసి యాజమాన్యం ఆధీనంలో (ఏయూఎమ్) ఉన్న మొత్తం విలువ 43,97,205 కోట్లుగా నమోదుచేసి దేశ జాతీయ ఆదాయంలో సింహభాగంగా నిలిచింది. మొత్తం భారతదేశంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సంస్థల ఆస్తుల కన్నా ఎక్కువ విలువైన ఆస్తులను ఎల్‌ఐసి కలిగి ఉన్నది. ఎల్‌ఐసి ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 1,831.08 కోట్లు ప్రభుత్వానికి డివిడెండ్‌గా అందించింది. భారతదేశ బీమా రంగంలో ప్రైవేట్, విదేశీ కంపెనీలను అనుమతించి 2 దశాబ్దాలు దాటిన నేపథ్యంలో కూడా 24 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీపడి 62.58 శాతం మొదటి ప్రీమియం ఆదాయాన్ని, 71.76 శాతం మేరకు పాలసీలను కైవసం చేసుకుని ప్రభుత్వరంగ ఎల్‌ఐసి మార్కెట్ లీడర్‌గా నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనే ఎల్‌ఐసి మొత్తం ఆదాయం 7,88,046.28 కోట్లు సముపార్జించింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 225.51 లక్షల మేరకు క్లెయిములను పరిష్కరించి 2,09,938.63 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. 98.6శాతం డెత్ క్లెయిములను పరిష్కరించి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 27.74 కోట్ల పాలసీలకు సేవలనందిస్తూ, ఎక్కువ మంది పట్టాదారులను కలిగి ప్రపంచంలోనే ఎల్‌ఐసి అతి పెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ప్రతికూల విధానాల ఫలితంగా జాతీయ బీమా పరిశ్రమ నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానాలలో భాగంగానే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఎల్‌ఐసి ఐపిఒ ద్వారా స్టాక్ మార్కెట్లో ప్రభుత్వం తన వాటాలో 3.5 శాతం మేర విక్రయించి జాతీయికరణ లక్ష్యాలకు తీవ్ర విఘాతం ఏర్పరిచింది. అయినప్పటికీ 5.64 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఎల్‌ఐసి, ఎస్‌బిఐను దాటి అత్యంత విలువైన ప్రభుత్వరంగ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వ అంతిమ లక్ష్యం, ఎల్‌ఐసిలో ప్రభుత్వ వాటాలను ఉపసంహరించి, ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు వినియోగించుకోవడమే. 2047 నాటికి అందరికి జీవిత బీమా అందించాలనే పేరుతో డిజటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికంగా ఉపయోగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాలు, లైసెన్సుల జారీ మూలధన అవసరాల మార్పులు, ఏజెంట్స్ పోర్టబిలిటీ నిబంధనలు, బ్యాంక్ ఎష్యూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ, ఆన్‌లైన్, డైరెక్ట్ మార్కెటింగ్ మోడల్స్, పెట్టుబడుల నిబంధనలు మొదలైన అంశాలపై, మార్పులను తీసుకురావడానికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రయత్నిస్తోంది. వీటిని అమలు చేస్తే బీమా పరిశ్రమను జాతీయాకరణ ముందు పరిస్థితులకు తీసుకువెళ్లే ప్రమాదం ఉంది. గత ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలించినట్లయితే అన్‌ఫెయిర్ బిజినెస్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి నమోదైనమొత్తం ఫిర్యాదులలో 50.41శాతం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించినదే గమనార్హం. ●

# అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం




## అసోం ప్రస్తుత సర్కార్ అవినీతిమయం

### భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ

**జోర్హట్(అసోం), జనవరి 18:** దేశంలో అత్యంత అవినీతిప్రభుత్వం, అవినీతి సిఎం ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అస్సాంలో మాత్రమేనని ఎఐసిసి నాయకుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపించారు. అసోంలో అత్యంత అవినీతి ప్రభుత్వం నడుస్తోందని, అలాగే అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం అని పేర్కొన్నారు. శివసాగర్‌జిల్లాలోని హోలోంగ్ వద్ద తనను కలిసేందుకు వచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయ్‌యాత్ర నాగాలాండ్‌నుంచి అసోంలోకి ప్రవేశించింది. దేశంలో ప్రజాధనం దోపిడీచేస్తూ మతవిద్వేషాలను బిజెపి, ఆర్‌ఎస్ఎస్‌లు రెచ్చగొడుతున్నాయని ఆయన అన్నారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో అసోం ప్రభుత్వ అవినీతి చిట్టాపై మాట్లాడతామని అన్నారు. తర్వాత జోర్హట్ జిల్లాలోని నకారాచి వద్ద దేబేరా పార్ వీధి సభలో కూడా రాహుల్ మాట్లాడారు. గిరిజనులకు ద్రోహంచేస్తున్నారని, తేయాకు కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉంచేసారని, అస్సాంలోని స్వదేశీ తెగలకు సంబంధించిన సమస్యలను కావాలనే పక్కనపెట్టారని ఆరోపించారు. అస్సాంలోని బిజెపి ప్రభుత్వం అవినీతికే ఎక్కువప్రాధాన్యం ఇస్తోందన్నారు.

వాస్తవానికి అస్సాం ముఖ్యమంత్రి అంత అవినీతి పరుడు మరెక్కడా లేరని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కుటుంబం మొత్తం అవినీతితో రాజ్యమేలుతున్నారన్నారు. ఆయన పిల్లలు, ఆయన ఆయన భార్య మొత్తం అవినీతికి పాల్పడుతున్నారని, డబ్బుతో అసోం ప్రజలను కొనుగోలు చేయవచ్చని భావిస్తున్నారన్నారు.

అయితే అసోం ప్రజలు అంత తెలివితక్కువ వారు కాదని, వారికి వెలకట్టలేరని రాహుల్ స్పష్టం చేసారు. ఆయన చేపట్టిన న్యాయ్‌యాత్ర బస్సు టాప్‌నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ యువతకు రాష్ట్రంలో ఉపాధిలేక నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. నిరుద్యోగంతో భారత్ వికసించలేదని, అన్ని ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామని, చిన్నమధ్యతరహా పరిశ్రమలను పునరుద్ధరించి ఎక్కువ కొలువులు సృష్టిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే అసోం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకం దరఖాస్తులకోసం క్యూలలో నిలుచున్న మహిళలు రాహుల్‌గాంధీ కాన్వాయ్ అటుగా రాగానే క్యూలను వదిలేసి రాహుల్‌ను కలిసి కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. నకచారి ప్రాంతంలో భారీ సంఖ్యలో మహిళలు రాహుల్ కాన్వాయ్‌ను అడ్డగించి మరీ ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

రాహుల్‌కూడా బస్సునుంచి బయటకు వచ్చి వారందరికీ అభినందనలు తెలిపారు. అనేకమంది రాహుల్ పాదాలను తాకేందుకు ముందుకువస్తే వారిని వారించారు. మహిళలు మొత్తంగా రాహుల్ గాంధీతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. వారి జీవనశైలి, స్థితిగతులగురించి రాహుల్‌గాంధీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ ఈ విడియోలను ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌పై పోస్టుచేయడంతో భారీ స్పందన వచ్చింది.



## అయోధ్య విశేషాలు



## గర్భాలయంలోకి చేరిన 'రామ్‌లల్లా'!

**అయోధ్య, జనవరి 18:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అనుబంధంగా ఏడురోజుల పాటు సప్తాహకార్యాచరణ సాగుతోంది. అయోధ్య కమిటీ ఎంపికచేసిన 51 అంగుళాల రాముని విగ్రహాన్ని గురువారం తెల్లవారుఝామున క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. వేదమంత్రోచ్ఛారణ, జైశ్రీరామ్ నినాదాలమధ్య ఆలయంలోనికి విగ్రహాన్ని చేరవేసారు. విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించే అవకాశం ఉందని శ్రీరామమందిర నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. ఈనెల 22న ప్రాణప్రతిష్ట వేడుకకు ముందువరకూ పూజాకార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రస్తుతం ఏడురోజుల పూజాసప్తాహం కొనసాగుతున్నట్లు తెలిపారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్‌చెక్కిన 51 అంగుళాల పొడవు 150 నుంచి 200 కిలోల బరువున్న రామ్‌లల్లా విగ్రహాన్ని అయోధ్య గర్భగుడిలో ప్రతిష్టాపన చేసేందుకు వీలుగా గర్భగుడిలోకి చేర్చే ప్రధాన ప్రక్రియ గురువారం ముగిసింది.

ఈనెల 21వరకూ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రాణప్రతిష్టరోజునకూడా కొన్ని కార్యక్రమాలుంటాయని ట్రస్ట్‌ప్రతినిధులు తెలిపారు. రామాలయంలో ప్రాణప్రతిష్ట మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం ఒంటిగంట లోపు ముగుస్తుంది. అంతకుముందు బుధవారం ప్రధాన విగ్రహం ప్రతీకాత్మక ప్రతిరూపాన్ని ఆలయంలోకి తెచ్చారు. కలశపూజనిర్వహించారు. ప్రస్తుతం 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్టకు సంబంధించిన క్రతువులు నిర్వహిస్తున్నారు.



## జమ్మూకాశ్మీర్‌లో పేలిన ల్యాండ్‌మైన్

### ఆర్మీ జవాన్ మృతి

**శ్రీనగర్, జనవరి 18:** జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఒసి) సమీపంలో ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టడంతో పేలుడు సంభవించి భారత ఆర్మీ జవాను ప్రాణాలు విడిచాడు. మరో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ ఘటన గురువారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. రాజౌరీ జిల్లా నౌషేరాలో నియంత్రణ రేఖ వెంబడి సైనికులు పెట్రోలింగ్‌లో ఉండగా ఒక జవాను ల్యాండ్‌మైన్‌పై అడుగుపెట్టడంతో ప్రమాదవశాత్తూ అది ట్రిగ్గర్ అయింది. దీంతో పేలుడు సంభవించడంతో ముగ్గురు ఆర్మీ జవాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని ఉధంపూర్‌లోని కమాండ్ ఆసుపత్రికి తరలించగా, ఒక సైనికుడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. అయితే మరణించిన జవాన్ వివరాలను భారత ఆర్మీ వెల్లడించలేదు.

# ఇరాన్-పాకిస్థాన్ పరస్పర దాడులు



### అది ఆ రెండు దేశాల అంతర్గత వ్యహారం : భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణులతో విరుచుకుపడిన విషయం విదితమే. 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ గ్రూప్‌నకు చెందిన రెండు స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులపై భారత్‌స్పందిస్తూ.. ఇది పూర్తిగా పాక్, ఇరాన్‌ల అంతర్గత వ్యవహారమని తెలిపింది. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని తేల్చి చెప్పిన విదేశాంగ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకున్న చర్యలను అర్థం చేసుకోగలమని అన్నారు. అటు.. పాకిస్థాన్ కూడా ఇరాన్‌పై ప్రతీకార దాడులు చేసింది. ఇరాన్ దాడుల్ని తీవ్రంగా పరిగణించిన పాక్.. ఇందుకు తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించినట్లుగానే క్షిపణి దాడులకు తెగబడింది. అయితే.. ఇరాన్‌లోని ఏడు ప్రాంతాల్లో బలూచ్ వేర్పాటువాద సంస్థలకు చెందిన శిక్షణ శిబిరాలే లక్ష్యంగా పాక్ దాడులు జరిపింది. అటు.. ఇరాన్ చేసిన దాడులకు నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాక్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో సంప్రదించేందుకు ఎన్నో మార్గాలు ఉండగా.. వాటిని కాదని ఇలా దాడులను ఎంచుకోవడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడింది.

మరోవైపు.. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సెన్ అమీర్-అబ్దుల్లాహియా ఈ దాడులపై మాట్లాడారు. తమ దేశం 'ఇరానియన్ టెర్రరిస్ట్ గ్రూప్'ను లక్ష్యం చేసుకొని దాడులు చేసిందని.. సోదర దేశమైన పాకిస్థాన్ జాతీయుల్లో ఎవరినీ టార్గెట్ చేయలేదని స్పష్టతనిచ్చారు. కాగా.. ఇరాన్, పాక్ చేసుకున్న పరస్పర దాడుల్లో మొత్తం 11 మంది మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నట్టున్న అధికారులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా.. అమెరికా, చైనా దేశాలు సైతం ఈ దాడులపై స్పందించాయి. ఇరాన్ మూడు దేశాల సార్వభౌమ సరిహద్దులను 48 గంటల్లో ఉల్లంఘించిందని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది. చైనా మాత్రం తటస్థ వైఖరిని ప్రదర్శించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతను పెంచే చర్యలను నివారించాలని, తమ తమ ప్రాంతాలను శాంతియుతంగా ఉంచాలని ఇరుపక్షాలను కోరుతున్నామని చెప్పుకొచ్చారు.



## అయోధ్య ప్రారంభోత్సవం కోసం మోడీ అనుష్ఠానం ఇదే

**న్యూఢిల్లీ:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ అనుష్టానం పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనవరి 12 నుంచి కఠిన నేలపై నిద్రపోతున్నారు.సాత్విక ఆహారం తీసుకోవడం కేవలం కొబ్బరి నీళ్లమాత్రమే తాగుతున్నారు. ఉదయం లేవగానే యోగా, వ్యాయామం ధ్యానం చేస్తూ గడుపుతున్నారు.'అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం. ఆరోజు చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవబోతోంది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నా సమక్షంలో జరగడం.. భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చడానికి భగవంతుడు నన్ను పుట్టించిట్లుగా భావిస్తున్నాను. ఈ ఘట్టం మనసును ఎంతో భావోద్వేగానికి గురి చేస్తోంది.నా జీవితంలో తొలిసారి ఇలాంటి అనుభూతి పొందుతున్నారు అయోధ్య ప్రాణ ప్రతిష్టాపనోత్సవం ప్రపంచానికీ పవిత్ర సందర్భం' అని ప్రధాని మోడీ తెలిపారు.జనవరి 22న అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరగనుంది.దీనికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ప్రధానితోపాటుగా దేశ విదేశాల నుండి ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు. ఆలయాన్ని నిర్మించిన కార్మికులు కుటుంబాలకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు వెళ్లాయి.వారిలో సామాన్యల నుంచి దేశాధినేతలున్నారు.

## కృత్రిమ మేధలో ఐదు లక్షలమందికి టిసిఎస్ శిక్షణ




**న్యూఢిల్లీ, జనవరి 18:** ఐటిసేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీసర్వీసెస్ తన మొత్తం వర్క్‌ఫోర్స్‌కు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించింది. ఐదు లక్షలమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చి ప్రస్తుత అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. టిసిఎస్ ఇప్పటికే 250కిపైగా జనరేటివ్ కృత్రిమ మేధ ప్రాజెక్టుల్లో ఉంది. ప్రపంచంలోనే ఏకైక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణపొంది ఇంజనీర్ల సంస్థగా తయారుచేయాలని చూస్తోంది ఇప్పటికే టిసిఎస్ 1.50 లక్షలమంది ఉద్యోగులకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చింది. ఏడునెలల కాలంలోనే ఉద్యోగులకు ఈ విభాగంలో తర్ఫీదునిచ్చింది. టిసిఎస్ ఇటీవలే ఇందుకోసం ఎఐ ఎక్స్‌పీరియన్స్‌జోన్‌ను ప్రకటించింది. ఈ జోన్‌లో ఉద్యోగులు, అభ్యర్థులకు అభ్యాసపూర్వక శిక్షణతోపాటు వివిధ మేజర్ సంస్థలనుంచి వచ్చే ఆఫర్లలోకూడా అభ్యర్థులకు చేయూతనిస్తుంది. అమెజాన్ వెబ్‌సర్వీసెస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలనుంచి వచ్చే ఆఫర్లపరంగా ఇంజనీర్లకు పలు సూచనలు మార్గదర్శకాలతోపాటు తర్ఫీదు నిస్తుందని టిసిఎస్ ఎఐక్లౌడ్‌యూనిట్ హెడ్ శివగనేశన్ తెలిపారు. పారిశ్రామిక, ఐటి కార్పొరేట్ రంగంలో కృత్రిమ మేధకు అపార అవకాశాలున్నాయని అందువల్ల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభ్యాసపూర్వక శిక్షణ తర్ఫీదుతో ఇంజనీర్లను తయారుచేస్తున్నట్లు తెలిపారు. వర్క్‌ఫోర్స్‌కు ముందు శిక్షణ ఇవ్వడం, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకుపోవడం వంటి అంశాలపై కీలక శిక్షణ ఇస్తోంది. జనరేషన్ అడాప్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై గడచిన ఏడునెలలుగా 1.50 లక్షలమందికి శిక్షణ ఇచ్చినట్లు శివగనేశన్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుభవం ఉన్న వర్క్‌ఫోర్స్ సంస్థగా టిసిఎస్‌ను రూపొందించనున్నట్లు టిసిఎస్ చీఫ్ టెక్నాలజీ అధికారి హోనయరిక్ విన్ తెలిపారు.

## 'బాధ్యతలున్నాయ్.. మరింత సమయం ఇవ్వండి'

### సుప్రీంకు బిల్కిస్‌బానో కేసు దోషులు



**న్యూఢిల్లీ, జనవరి 18:** కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితో పాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యచేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈకేసులో 11 మంది దోషులు 15 యేళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా, ఆ దోషుల్లో కొందరు అదృశ్యమైనట్లు కొద్దిరోజుల క్రితం కొన్ని కథనాలు వెలువడ్డాయి.

## ప్రధానిమోడీ పర్యటనకు 22 వేలమందితో బందోబస్తు

**చెన్నై, జనవరి 18:** ప్రధానిమోడీ పర్యటనకోసం గ్రేటర్ చెన్నై నగర పోలీసులు 22 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. శుక్రవారం ప్రధానిమోడీ చెన్నై పర్యటనకు వస్తున్నారు. ఆరవ ఖేలో ఇండియా యువ క్రీడోత్సవాలను ప్రారంభిస్తారు. పెరియామెట్‌లోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ఈ క్రీడలనుప్రారంభిస్తారు. గ్రేటర్‌చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్‌రాథోర్ ప్రత్యేక భద్రతా సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్‌యూనిట్లు, సాయుధ రిజర్వు, కమాండో ఫోర్స్, పోలీస్ సిబ్బందిని మోడీ పర్యటన బందోబస్తుకు వినియోగిస్తున్నారు. వీటితోపాటు తమిళనాడు స్పెషల్‌పోలీస్ సిబ్బందిని కూడా బందోబస్తుకు నియమించారు.

ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు రాథోర్ చెప్పారు. నగరంలో మోడీ పర్యటన రూటులో రెడ్‌జోన్లను కూడా గుర్తించారు. అలాగే కొన్ని ముఖ్య కీలకకేంద్రాలను కూడా గుర్తించి ఆప్రాంతాల్లో నోఫ్లైడ్రోన్ జోన్‌లుగా ప్రకటించారు. ఇతర వైమానిక ఉపకరణాలు ఏవీకూడా మోడీ పర్యటన ఆసాంతం ఎగరకుండా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటే ప్రధాని మోడీ అక్కడ పార్టీ పరమైన సమావేశంలోకూడా పాల్గొంటారని తెలుస్తోంది.

## రామమందిర వేడుక సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హాఫ్ డే హాలిడే


**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. మరో నాలుగు రోజుల్లో ప్రాణప్రతిష్ట నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ వేడుక దృష్ట్యా జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సగం రోజు మాత్రమే పనిచేస్తాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ప్రకటించింది. రామ్ లల్లా ప్రాణప్రతిష్ట వేడుకలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా దేశంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, పరిశ్రమలు జనవరి 22న మధ్యాహ్నం 2.30 వరకు మూసిఉంటాయి అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో సంబంధిత శాఖ పేర్కొంది. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ రోజు విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఇండిగో,ముంబయి ఎయిర్‌పోర్టులకు భారీ జరిమానా

**ముంబయి,జనవరి 18:** విమానం ఆలస్యం కావడంతో ప్రయాణీకులురన్‌వే పక్కనే నేలపై కూర్చుని భోజనం చేసిన ఘటనలో ఇండిగో విమానయాన సంస్థ, ముంబయి ఎయిర్‌పోర్టుపై డైరెక్టరేట్‌జనరల్ కార్యాలయం సివిల్‌ఏవియేషన్ సెక్యూరిటీ ఆగ్రహం వ్యక్తంచేసాయి. అంతేకాకుండా అటు ముంబయి ఎయిర్‌పోర్టు, ఇటు ఇండిగో విమానయాన సంస్థకు జరిమానా విదించాయి. ప్రయాణీకుల అసహనానికి కారణమైన ఇండిగో సంస్థపై రూ.1.5 కోట్ల జరిమానా, ముంబయి ఎయిర్‌పోర్టుకు 90 లక్షల రూపాయల జరిమానాలు విధించాయి. జనవరి 15వ తేదీన గోవానుంచి బయలుదేరిన విమానం ఢిల్లీకి వెళ్లాల్సిఉంది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పొగమంచుకారణంగా ఢిల్లీకి బదులు ముంబయిలో దిగింది. చాలాసేపు విమానంలోనే వేచి ఉన్న ప్రయాణీకులు విసిగిపోయి కిందకు దిగొచ్చి రన్‌వేపక్కనే కూర్చుని భోజనాలుచేసారు. ఈ ఘటనను పౌరవిమానయానశాఖ సీరియస్‌గా తీసుకుంది,. రన్‌వేపై ప్రయాణీకుల కదలికలను నియంత్రించకుండా ముంబయి ఎయిర్‌పోర్టు సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చూపించారని డిజిసిఎ ఆగ్రహం వ్యక్తంచేసింది.

# జాంబియాలో కలరా విజృంభణ

## 400 మంది మృతి, 10వేల మందికి సోకిన వ్యాధి



**లుసాకా, జనవరి 18:** ఆఫ్రికా దేశం అయిన జాంబియా కలరా విజృంభణతో వణికిపోతోంది. రోజురోజుకు కలరావ్యాధి వ్యాప్తి ఎక్కువ కావడంతో అక్కడి ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. కలరా సోకిన వారి సంఖ్య ఆ వ్యాధి సోకి చనిపోయిన వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం అక్కడ తీవ్ర సంచలనంగా మారుతోంది. తాజాగా విస్తరిస్తున్న కలరా కారణంగా జాంబియాలో మృతిచెందిదిన వారి సంఖ్య 400 దాటింది. మరో 10 వేల మందికి సోకినట్లు జాంబియా ప్రభుత్వ అధికారులు తెలిపారు. కలరా భయంతో జాంబియాలోని పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం కట్టడి చర్యలను ముమ్మరం చేసింది. గతేడాది అక్టోబర్ నెలలో జాంబియాలో కలరా వ్యాప్తి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఆ దేశంలో 412 మంది మరణించగా 10,413 కేసులు నమోదయ్యాయి.

దేశంలోని సగం జిల్లాలు, 10 ప్రావిన్సుల్లోని తొమ్మిదింటిలో కలరాను కనుగొన్నట్లు జాంబియన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2 కోట్ల జనాభా ఉన్న జాంబియాలో రోజుకు 400 కంటే ఎక్కువ కలరా కేసులు నమోదవుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే జాంబియాలో కలరాని నివారించేందుకు సామూహిక టీకా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. దీంతోపాటు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. కలరా సోకి తీవ్ర అవస్థలు పడుతున్న రోగులకు దేశ రాజధాని లుసాకాలో ఉన్న భారీ ఫుట్‌బాల్ స్టేడియంలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసింది. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సోకితే తీవ్రమైన డయేరియాకు కారణం అవుతుంది. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. 2023 ప్రారంభం నుంచే మలావీ, మొజాంబిక్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా దేశాల్లో కలరా కేసులు వెలుగు చూస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాల్లో అతీ తీవ్రమైన కలరా వ్యాప్తి 2023లో మలావీ దేశంలో అత్యంత దారుణంగా ఉందని గతేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

నైజీరియా, ఉగాండా, దేశాలతో పాటు మరో 30 దేశాలు గత కొన్ని యేళ్లుగా కలరా విజృంభణకు గురయ్యారని తెలిపింది. ఎన్నోసార్లు కలరా వ్యాప్తి చెందింది. అయితే ఇందులో ఎక్కువ కేసులు రాజధాని లుసాకాలోనే నమోదు కావడం సంచలనంగా మారింది. 60 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఫుట్‌బాల్ స్టేడియాన్ని జాంబియా ప్రభుత్వం తాత్కాలిక ఆసుపత్రిగా మార్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి జాంబియాకు దాదాపుగా 14 లక్షల కలరా డోసుల వ్యాక్సిన్ అందింది. త్వరలోనే మరో 2 లక్షల డోసులు వస్తాయని జాంబియా అధికారులు అంచనావేస్తున్నారు.

## శ్రీనగర్ కాల్పులకు యాసిన్‌మాలిక్ పర్యవేక్షణ

### ఢిల్లీకోర్టులో జెకెఎల్ఎఫ్ నేతను గుర్తించిన ప్రత్యక్ష సాక్షి



**న్యూఢిల్లీ, జనవరి 18:** జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 1990లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బందిపై జరిగిన కాల్పుల్లో వేర్పాటు వాద నాయకుడు యాసిన్‌మాలిక్ ఉన్నాడని నాటి సంఘటన ప్రత్యక్ష సాక్షి కోర్టులో వాంగ్మూలం ఇచ్చాడు. ఐఎఎఫ్ అధికారి రవిఖాన్ మరో ముగ్గురు ఆనాడు యాసిన్ జరిపిన కాల్పుల్లో మృతిచెందారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1990 జనవరి 25న యాసిన్ మాలిక్ రావల్పోరా ప్రాంతంలో ఈ కాల్పులకు తెగబడినట్లు తేలింది. ఐఎఎఫ్ సిబ్బందిలో ఒకరయిన రాజ్‌వర్ ఉమేశ్వర్ సింగ్‌మాలిక్‌ను గుర్తుపట్టాడు. సిబిఐ విచారణలోభాగంగా వర్చు వల్‌గా జరిపిన విచారణలో యాసిన్‌మాలిక్‌ను గుర్తించినట్లు తేలింది. మాలిక్‌ను 2018 నుంచి ఢిల్లీలోని తీహార్‌జైలులోఉంచారు. యాసిన్ మాలిక్ ఆధ్వర్యంలోని ఉగ్రవాదుల బృందం ఐఎఎఫ్ సిబ్బందిపై కాల్పులుజరిపారు. ఈదాడిలో నలు గురుచనిపోగా 22మంది తీవ్రగాయాలపాల య్యారు.

ఆనాడు జెకెఎల్ఎఫ్ నేతగా యాసిన్ మాలిక్ కొనసాగాడని తేలింది. 1990లో మాలిక్‌ను అరెస్టుచేసారు. సిబిఐ అదే ఏడాది ఆతనిపై ఛార్జిషీటు నమోదుచేసింది. ఆ తర్వాత విచారణ జరగలేదు. 1994లో ఈ మాలిక్ విడుదలయ్యాడు. హైకోర్టు ఆయనపై విచారణకు స్టే ఇచ్చింది. ఆ తర్వాత మాలిక్ జెకెఎల్ఎఫ్‌ను చీల్చి అహింసావాద విభాగానికి నాయకుడిగా వచ్చాడు.సంస్థ వ్యవస్థాపకుడు అమానుల్లాఖాన్ మాత్రం హింసాత్మక విభాగానికి నాయకుడుగా కొనసాగాడు.

# తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులు ఎన్టీఆర్– ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు ప్రభాతవార్త : తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా ఎన్ టి రామారావు నిలిచిపోతారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో గురువారం టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మల సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వైద్య సిబ్బందికి పండ్లు,రొట్టెలు,పాలు అందజేశారు. రక్తదాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూజాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడంతోపాటు గుర్తింపును తీసుకువచ్చింది ఎన్టీఆర్ యే నన్నారు.మన రాష్ట్రమే కాదు దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీని స్థాపించడమే కాకుండా ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే పేదలకు రూపాయలకే కిలో బియ్యం అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధితో పాటు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించింది మహానుభావుడు అన్న ఎన్టీఆర్ అన్నారు. జగతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి టౌన్ పార్టీ ప్రెసిడెంట్ , రాష్ట్ర టిడిపి సెక్రెటరీ పెచ్చెట్టీ బాబు, ధనాని ప్రకాష్, వల్లభు శ్రీనివాస్, మీసాల రాము, మహమ్మద్ జానీ, కర్నేనా గౌర్నాయుడు, పిసిని రాము ,కొల్లు పవన్ ,గంధం సుబ్బారావు, ధనాని శ్రీరామ్ మూర్తి ,శిడగం సతీష్, తెలనాకుల కోటేశ్వరరావు, బత్తుల మేరీ నిర్మలకుమారి ,త్సవటపల్లి నాగబాబు, కోడి విజయభాస్కర్, పాముల రజిని ,అందే కోటి వీరభద్రం, ఆరిమిల్లి చిన్ని, సీతారామాంజనేయులు ,పాలవలస తులసిరావు, ఫకీర్ బాబు, బిరుదుకోట శేఖర్ ,కొండ్రెడ్డి సూరిబాబు, పొట్నూరి శ్రీనివాస్ ,అల్లం తాతాజీ ,మజ్జి వెంకట అప్పారావు చామంతుల సత్యనారాయణ, బీర వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్ సెల్ :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జనవరి 18 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ప్రతినెల మూడో శుక్రవారం కలెక్టరేట్లో జరుగుతుందని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమవరం కలెక్టరేట్ లో స్పందన సమావేశ మందిరంలో రేపు శుక్రవారం ఉదయం 11:00 గంటలకు ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ ప్రారంభమవుతుందన్నారు. ఉద్యోగులు ఎవరైనా తమ సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. గ్రీవెన్స్ సెల్ కు వెళ్లదలచిన ఉద్యోగులకు అధికారులు అనుమతులు ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆ ప్రకటనలో కోరారు.

## పేదలందరూ సొంత ఇంటి కల నిజం చేసుకోవాలి విప్ గ్రంధి, కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 18 ప్రభాతవార్త : పేదలందరూ స్వంత ఇంటి కి యజమానులు కావాలనేది ప్రభుత్వ ఆశయం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విఫ్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు.గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి "నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్ మెంటు తొలి దఫా 4,07,300 మందికి 46.90 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు.స్థానిక కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు కలసి హాజరు అయ్యి తిలకించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విఫ్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులకు వడ్డీ రీయింబర్సుమెంటు ఇచ్చి స్వంత ఇంటి యజమానులు కావాలనేది చరిత్రాత్మకం సంఘటన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి స్వంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రతి నిరుపేద కుటుంబం స్వంత ఇంటిని ఏర్పచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ప్రతి నిరుపేద కుటుంబం స్వంత ఇంటిని కలిగి ఆర్థికంగా అభివృద్ధి చెంది, సమాజంలో గౌరవంగా నిలబడాలనే ఉద్దేశంతో బృహత్తర పథకం ప్రవేశపెట్టుట జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్థానిక శాసన



సభ్యులు గ్రంధి. శ్రీనివాస్ అన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులు వడ్డీ రీయింబర్సుమెంటు జిల్లాలో 16,469 మందికి రూ 2.49 కోట్లు నమూనా చెక్కును లబ్దిదారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అందజేశారు. జిల్లా మొత్తంగా 16,469 మంది మహిళా లబ్దిదారులకు రూ 2.49 కోట్లులి జమచేసినట్లు జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి డా.ఆర్పీ ఆనంద కుమార్, దయార్డీఏ పిడి యస్ వియస్ ప్రసాద యాదవ్, గృహ నిర్మాణ ఇఇ లు బి వెంకట రమణ, బి వేణుగోపాల్, డిఇలు జి పిచ్చియ్య, కెవివి యస్ ప్రసాదు, మెప్మా ఐబి గ్రంధి పార్వతి, ఏయంసి చైర్మన్ కోటిపల్లి బాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు కొట్టి కుటుంబరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టరు కామన నాగేశ్వరరావు, నాయకులు చినమిల్లి వెంకట రాయుడు, నడింపల్లి అశోక్ వర్మ, మహిళా లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.


## జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి జడ్పీ చైర్మన్ పద్మశ్రీ

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని వేగవంతం చేయాలనీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం పెదపాడు మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిపై అధికారులతో చైర్ పర్సన్ సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ నిరు పేదలందరికీ స్వంత గృహం అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకంలో పేదలందరికీ ఇళ్ళు పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షలకు పైగా నిరుపేదలకు ఇళ్ల స్థల పట్టాలు అందించడంతో పాటు స్వంత ఇళ్ళు నిర్మిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేసి జగనన్న గృహ నిర్మాణాలలో ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. పెదపాడు మండలంలో పేదలకు 3851 ఇళ్ల స్థలంతో పాటు ఇల్లు




మంజూరు చేయడం జరిగిందని, వీటిలో 1205 ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, 2003 ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు. వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి పెదపాడు మండలాన్ని జిల్లాలో ప్రధమ స్థానంలో ఉంచాలన్నారు. జగనన్న కాలనీలలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలని, మౌలిక సదుపాయాలకు అవసరమైతే 5 లక్షల రూపాయలలోపు పనులు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయుటకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో ఏలూరు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేవీఎస్ఆర్.రవికుమార్, గృహ నిర్మాణ శాఖ డివిజనల్ ఇంజనీర్ రమాకాంత్, పెదపాడు తహసిల్దార్ విజయకుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జే.తేజ రతన్, ఏపిఎం సుమలత మరియు మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## వనువులమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర - కార్యక్రమంలో చీఫ్ విప్ ముదునూరి...




నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణం 18వ వార్డులో శ్రీ వనువులమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సంక్రాంతి సందర్భంగా జరిగే వనవులమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవారి జాతర చాలా ఘనంగా జరుగుతుందని అన్నారు. ఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా చాలా సంతోషంగా పాల్గొంటారని అన్నారు. జాతర మహోత్సవ ఏర్పాట్లు ఇంత ఘనంగా చేసిన ఆలయ



కమిటీ సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కామన బాల సత్యనారాయణ, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, దొంగ మురళీకృష్ణ, పాలకోటి తాతారావు, కేసరి రుద్రకోటయ్య, తమరాడ విష్ణు, అడ్డాల నరసింహారావు, వెన్న ప్రకాష్ , ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్ సజీవంగా ఉన్నారు- బలే ఏసు



కైకలూరు జనవరి 18 (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల మనస్సుల్లో సజీవంగా వున్నారని టిడిపి రాష్ట్ర వడ్డీల సాధికారిక సమితి కన్వీనర్ బలే యేసు రాజు కొనియాడారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని శృంగవరప్పాడు గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యేసు రాజు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీని స్థాపించి దేశరాజకీయాలలో కొత్త దనాని శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదు వెంకటేశ్వరరావు,జయరాజు,శ్రీరామరాజు,బలే రామయ్య,మణికంఠ,మురళి,సుబ్రహ్మణ్యం,దుర్గారావు, పెదవడ్డి నర్సింహులు,నాగరాజు,శివకృష్ణ కొల్లేరు లంక గ్రామాల పెద్దలు ,పెంచికలమర్రు మాజీ సర్పంచ్ సుబ్బరాజు గారు ,సైదు కొండలరావు కార్యకర్తలు పాల్గొన్నారు...

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు కాంస్య విగ్రహ నిర్మాణంతో సముచిత గౌరవం -ఏలూరులో సామాజిక సమతా సంకల్ప బైక్ ర్యాలీకి అపూర్వ స్పందన

**ప్రభాతవార్త–ఏలూరు :** సామాజిక సమతా సంకల్ప కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన బైక్ ర్యాలీకి అపూర్వ స్పందన లభించింది. ఏలూరు ఇండోర్ స్టేడియం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు దళిత నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇండోర్ స్టేడియం నుంచి మొదలైన బైక్ ర్యాలీ ఫైర్ స్టేషన్, జూట్ మిల్, పాత బస్టాండు మీదుగా ఎఎస్ఆర్ స్టేడియంకు చేరుకుంది. ఏలూరు పాత బస్టాండు వద్ద వున్న డా. బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఈడా చైర్మన్ బొద్దానీ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నెల 19వ తేదీన విజయవాడలో భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు



ముందస్తుగా సామాజిక సంకల్పం పేరుతో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహణతో పాటు ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మానవహారాన్ని నిర్వహించారు. బైక్ ర్యాలీలో సుమారు 500 మంది పాల్గొనగా మానవహారంలో సుమారు మూడు వేల మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రవేశిక సంబంధించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడని 19వ తేదీన డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోబోతున్న అపురూప ఘట్టంలో కుల మతాలకు అతీతంగా ఒక పండుగలా పాల్గొనేలా ప్రతిఒక్కరూ పాల్గోవాలన్నారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సామాజిక న్యాయానికి ప్రతీకగా డా. బి.ఆర్. అంబేద్కర్ మహా శిల్పం నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాధిస్తున్నారన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తూ ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనారిటీలకు 50 శాతం పైగా పదవులు కేటాయించి వారికి సముచిత గౌరవం కల్పించాలన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారన్నారు. కింద పీఠం నుంచి 206 అడుగుల డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డా.బిఆర్.అంబేద్కర్ ఒక కులానికి, మతానికి చెందిన వారు కాదని భారతీయులందరికి చెందిన వ్యక్తని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి అన్నారు.

## కోళ్ళ వ్యర్ధాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నిడమర్రు ప్రభాతవార్త :గణపవరం నుండి మోటార్ సైకిల్ పై కోళ్ళ వ్యర్ధాలను తరలిస్తున్న వ్యక్తిని నిడమర్రు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు కి అందిన సమాచారం మేరకు నిడమర్రు గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు యువకులు మోటర్ సైకిల్ పై సంచుల్లో కోళ్ల వ్యర్ధాలు నింపుకొని తోకలపల్లి గ్రామానికి వెళ్తుండగా పోలీసులు ను చూసి రెండు మోటార్ సైకిల్ పరారయ్యారు. ఒకరిని అదుపులోకి తీసుకుని కోళ్ళ వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లో పారబోసారు. మోటార్ సైకిల్ ను తోకలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తినీ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు నిడమర్రు పోలీసులు తెలిపారు. ప్రజలకు హానికరమైన వ్యర్థాలను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు



## కారణజన్ముడు ఎన్టీఆర్

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 28వ సందర్భముగా క్రోవిడి ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి అధ్యక్షతన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనగా ముత్యాల స్వామి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా మరియు చలనచిత్ర సీమకు తెలుగు నాట రాజకీయ చైతన్యాన్ని రగిలించిన నాయకునిగా ఇటు రాజకీయంగానికి వన్నె తెచ్చిన ఎన్టీ రామారావు తీసుకొచ్చిన విప్లమాత్మక మార్పులను స్మరించుకున్నారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సారికి లెనిన్



బాబు కస్టర్ ఇంచార్జ్ ఆదిరెడ్డి చంద్రావు ఆరు మిల్లి కనకారావు ఎండి గఫర్ ఖాన్ ఎం త్రిమూర్తులు సత్తినీడి వెంకటేశ్వరరావు ( నాని) అంబల్ల నాగబాబు సంపంగి రంగారావు పోసిన్ శెట్టి రామమూర్తి వుద్ది సే రామ్మూర్తి ఎండి కరీం ఖాన్ తెలియజేసిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వ టిడ్కో గృహాలు ఉచితం - ఎమ్మెల్యే నిమ్మల

ప్రభాత వార్త పాలకొల్లు : రాష్ట్రంలో అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన కూటమి టిడ్కో గృహాలను ఉచితంగా ఇస్తామని అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. టిడిపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలను నమోదు చేశారు. టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రాగానే కుటుంబ సభ్యులకు కలిగే లబ్ది బాండులను అందజేశారు. ఈ సందర్భంగా కొందరు లబ్ధిదారులు నాలుగు రోజులుగా మున్సిపాలిటీ తాగునీటి ట్యాంకర్ రావడంలేదని, ఈరోజు మధ్యాహ్నం 12:30 అయిన రాలేదని, మురుగు డ్రైనులు బాగు చేయడం లేదని ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రామానాయుడు సెల్ ఫోన్ లో కమిషనర్ తో మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలైనా ఈ ప్రాంతానికి మంచినీటి వాటర్ ట్యాంకర్ రాకపోతే ఏ విధంగా వంట చేసుకుంటారు, మంచినీరు ఎలా తాగుతారు అంటూ ప్రశ్నించారు. మురుగు డ్రైన్లు బాగు చేయడం లేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ఆచంటలో జరిగిన టిడిపి బహిరంగ సభలో గృహాలు ఉచితంగా ఇస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీని సెల్ ఫోన్ లో చూపించారు. జగన్ ఎన్నికల్లో ఉచితంగా ఇస్తానని చెప్పి నాలుగున్నర సంవత్సరాలు దాటిన పది శాతం మిగిలిన గృహాలకు రూపాయి ఖర్చు గాని, అర బస్తా సిమెంట్ పని గానీ చేయకుండా మాట తప్పాడని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన గృహాలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి జగన్ తన ఖాతాలో వేసుకుని లబ్ధిదారుల నెత్తిన రుణ భారం మోపడన్నారు. పెదగరువు



ప్రాంతంలో కూడా గృహాలను నిర్మించి ఇస్తామని చెప్పారు. మరో రెండు నెలల్లో అందరి కష్టాలు తీరబోతున్నాయని, ఆఖరి ఇంటి వరకు లబ్ధిదారులకు అందజేసే బాధ్యత నాదంటూ ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెచ్చెట్టి బాబు అల్లం తాతాజీ,బీరక శ్రావణ్,మురాల విజయలక్ష్మి,దేవల్ల లక్ష్మి,సంగుల విజయ లక్ష్మి, బందెల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దుర్మార్గపు పాలన అంతానికి అందరూ సహకరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో దుర్మార్గపు పాలన అంతానికి కుల, మతాలతకతీతంగా ఎవరి వంతు పాత్ర వారు పోషించాలని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడానికి అందరూ సహకరించాలని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని నిర్వహించారు. స్థానిక కాకర్ల కాంప్లెక్స్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. 23వ వార్డులో ఎన్టీఆర్ విగ్రహానికి పట్టణ మాజీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, తూటికుంట దుర్గారావు, బైపాస్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్, సంత మార్కెట్‌లో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మార్కండేయపురం, ఎన్టీఆర్ నగర్, బుట్టాయగూడెం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ఎన్టీఆర్ జీవిత విశేషాలను వివరించి, ఎన్టీఆర్ ఆశయం కోసం టీడీపీ, ఎన్టీఆర్ అభిమానులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నంబూరి రామచంద్రరాజు, ఆకుమర్తి రామారావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, తెలగారపు జ్యోతి,చిట్రోజు తాతాజీ, పగడం సౌభాగ్యవతి, పాతూరి అంబేడ్కర్, కొండ్రెడ్డి కిషోర్, అల్లూరి రామకృష్ణ, సత్యవరపు బుల్లి, షేక్ యాకూబ్, చిలంకూరి బాబి, కాసాని ప్రసాద్, కొంచాడ ప్రసాద్ తదితరులతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో సామాజిక సమతా సంకల్ప ర్యాలీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం విజయవాడలో ఈ నెల 19వ తేదిన జరగనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మద్దతుగా సామాజిక సమతా సంకల్ప ర్యాలీ జరిగింది. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నుంచి బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ట్రయినీ కలెక్టర్ శ్రీపూజ, ట్రయినీ డీఎస్పీ విద్య, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్, తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో కే.విజయప్రసాద్, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులె, మెప్మా సచివాలయాల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ భవానీప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ట్రయినీ కలెక్టర్ శ్రీపూజ, ట్రయినీ డీఎస్పీ విద్య, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో విజయప్రసాద్ తదితరులు అంబేడ్కర్ జీవిత విశేషాలను వివరించారు. కమిషనర్ భవానీప్రసాద్ తన ప్రసంగంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణంలోని ఐదు అంబేడ్కర్ విగ్రహాలకు రంగులు వేయించి, సుందరంగా తీర్చిదిద్దామని, శుక్రవారం ఇక్కడ నుంచి విజయవాడ వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.

## ఏలూరు జిల్లా వైసీపీ యువజన నూతన కమిటి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా యువజన విభాగ నియమించడమైందని ఏలూరు జిల్లా యువజన గురువారం ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. తాను అధ్యక్షుడిగా సేవలందించానని, పార్టీ విజయానికి, తిరిగి రెండోసారి తనకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈ కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి లభించడంలో శ్రీధర్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నానిలకు ఎన్నికల్లో ఏలూరు జిల్లాలోని అసెంబ్లీ స్థానాల్లోనూ వైసీపీ ఘన విజయం సాధించడంలో పార్టీ వ్యవస్థాపకులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి కమిటిలో వివిధ హెూదాల్లో నాయకులను అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్ గతంలో జిల్లా యువజన విభాగానికి అభివృద్ధికి చేసిన కృషిని సేవలను గుర్తించి పదవినిచ్చినందుకు ఆయనకు ప్రత్యేక సహకరించిన ఏలూరు ఎం.పీ కోటగిరి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే నియోజకవర్గాల్లోనూ, ఏలూరు ఎం.పీ సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా యువజన విభాగ కమిటీలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలైన ఏలూరు, చింతలపూడి, పోలవరం, కైకలూరు, నూజివీడు, దెందులూరు, ఉంగుటూరు నుంచి 42మందిని వివిధ హెూదాలలో నియమితులయ్యారని తెలిపారు.

## సంక్షేమ పథకాలకు చిరునామా అన్న ఎన్టీఆర్
### - మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు జనవరి 18 (ప్రభాతవార్త): దేశంలోనే అత్యున్నతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దే నని తెలుగుదేశం పార్టీ నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా స్థానిక సబ్ స్టేషన్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించిన పలువురు నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలు దిసిలా వ్యాపింపజేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని సంక్షేమ పథకాలకు ఆయనే చిరునామా అని కిలో రెండు రూపాయల బియ్యం ప్రజల వద్దకే పాలన లాంటి అనేక పథకాలను అమలు చేసిన ఘనత ఆయనదని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కృషిచేసి రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 38వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె
### నిడదవోలులో భారీ ప్రదర్శన



నిడదవోలు జనవరి 18 (ప్రభాతవార్త) : కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో సమ్మె ప్రారంభించిన అంగన్వాడీలు సమ్మె నేటికీ 38వ రోజుకి చేరుకుంది. ప్రభుత్వం సమ్మెను పరిష్కరించకుండా యస్మా చట్టాన్ని ప్రయోగించడం అంగన్వాడీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసే ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిడదవోలులో అంగన్వాడీలు భారీ ప్రదర్శన మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు జువ్వాల రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల కోసమే సమ్మె చేస్తున్నారని సమాన పనికి సమాన వేతనం ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్న అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా బల ప్రదర్శనకు పూనుకోవడం శోచనీయమని ఆయన అన్నారు ప్రభుత్వం వెంటనే పట్టుదలలకు పోకుండా వారి న్యాయమైన డిమాండ్లను ఆమోదించి సమ్మె పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవి ఏ ఎల్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 18: చింతలపూడి మండలం ఊటసముద్రం గ్రామపంచాయతీలో సేవా సంస్థ ఏలూరు వారి ఆధ్వర్యంలో జీవి ఎ ఎల్ వారి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ కాకాని రాంబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ పాడి పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా పరీక్షలు చేయించి తగిన వైద్య సదుపాయం చేస్తే పశువుల ద్వారా తగిన ఆదాయం పొందవచ్చని పాల ఉత్పత్తి పెరుగుతుందని కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు పశు వైద్య అధికారి డాక్టర్ శివ నాగేంద్రబాబు మాట్లాడుతూ పాడిపశువుల పెంపకం పట్ల రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు సుమారు 458 పశువులకు మినరల్ విక్టర్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి సేవ సంస్థ కార్యదర్శి ఉప్పే రాజారావు ఇంట్రెస్ట్ కంపెనీ రాకేష్ జి వి ఏ ఎల్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ ప్రతాప్ కుమార్ ప్రభు రైతులు సత్యనారాయణ జి రాంబాబు కంపల్ కంపసాటి నాగేశ్వరరావు మహిళా రైతులు మరీదు మంగమ్మ చెన్ను కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## కొమ్ముగూడెంలో ఎన్టీఆర్ వర్ధంతి



బుట్టాయగూడెం, జనవరి 18, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెం సెంటర్‌లో ఎన్టీఆర్ 28వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పూలమాల వేసి నివాళు లర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యండ్రప్రగడ శ్రీనివాసరావు, జిల్లా రైతు కార్యదర్శి గద్దే అబ్బులు, పంచాయతీ ఉప సర్పంచ్ కుందుల శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ లోడు ట్రాక్టర్ బోల్తా
### - ఒక వ్యక్తికి గాయాలు

చాట్రాయి, జనవరి 18, ప్రభాతవార్త : జామాయిల్ కర్రలను అధికలోడు వేసుకుని జనార్ధనవరం నుండి చాట్రాయి వస్తున్న ట్రాక్టర్ చాట్రాయి ఊర చెరువు సమీపంలో పల్టీ కొట్టడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు ప్రకారం జనార్ధన వరం నుండి ట్రాక్టర్ వస్తుండగా చాట్రాయి నుండి ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన బచ్చు శరణ్ ఇంటికి వెళు తుండగా గోతులో పడిన ట్రక్కు పల్టీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శరణ్ మీద పడిపోయింది. ఇది గమనించిన చుట్టుపక్కల వాసులు వెంటనే జామాయిల్ కర్రలను తొలగించి కర్రల్లో ఇరుక్కుపోయిన శరణ్ ను హుటాహుటిన బయటకు లాగారు. దీనితో ప్రాణాపాయం తప్పగా గాయాలు కావటంతో 108 అంబులెన్స్ ద్వారా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న చాట్రాయి ఎస్సై స్వామి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. రోడ్డుకు అడ్డంగా జామాయిల్ కర్రలు పడిపోవడంతో వాటిని తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేశారు. లారీ కి సరిపడ కర్రలను ట్రాక్టర్ పై లోడ్ చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అధికలోడులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలన



పాలకొల్లు (పోడూరు), జనవరి 18,ప్రభాతవార్త: పాలకొల్లులో కొత్తగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులను వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నుండి వేగంగా నిర్మించిప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మెడికల్ అండ్ హెల్త్, ఎంపీటీసీ వినుకొండ రవి, కాంట్రాక్ట్ రాజు, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతత ప్రమాదాలను నివారిస్తాయి : చినమిల్లి .



అత్తిలి – జనవరి 18( ప్రభాత వార్త ):తణుకు డిపో లో భద్రతా మాసోత్సవాల కార్యక్రమం లో భాగంగా నర్సాపురం వై ఎన్ కళాశాల హెచ్చార్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ పాల్గొని విలువైన విషయాలను వివరించారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే మానసిక ప్రశాంతత అవసరం అని, డ్రైవింగ్ చేసేటప్పుడు కోపం, ఆవేశం,అనవసర విషయాలు గురించి ఆలోచన చేయడం వంటివి చేయకుండా ఉంటే ప్రమాదలను చాలా వరకు నియంత్రించవచ్చని వివరించారు.కేవలం ప్రమాద భరిత సూచనలే కాకుండా మంచి జీవన విధానానికి ఉపయోగపడే ఎన్నో విషయాలను వివరించారు. డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఆఫీస్ సూపరిండెంట్ రమణమూర్తి, గ్యారేజ్ ఇంచార్జి శ్రీనివాస్, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పున్నయ్య, టి ఐ 2 బివికె రావు, ఎస్ డి ఐ కల్యాణరాజు,ఆయిల్ డిసి ఆలీ, గ్యారేజ్ ప్రసాద్, యూనియన్ నాయకులు, డ్రైవర్ లు, కండక్టర్ లు, మెకానిక్ లు పాల్గొన్నారు.

## నాదెండ్లను కలుసుకున్న విడివాడ



అత్తిలి – జనవరి 18( ప్రభాత వార్త ):జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు రాజమండ్రి లోమర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విడివాడ రామచంద్ర రావుకి సూచనలు ఇచ్చారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



జీలుగుమిల్లి, జనవరి–18, ప్రభాతవార్త: మండలంలోని పి అంకంపాలెంలో నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ అటు సినీ రంగాన్ని, ఇటు రాజకీయ రంగాన్ని ఏలిన మహానీయుడని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి టిడిపి కార్యకర్త పుణికి పుచ్చుకుని, పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి టిడిపి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్దా జగ్గారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## మచ్చలేని మహానేత ఎన్టీఆర్



చాట్రాయి, జనవరి 18, ప్రభాతవార్త : పేదల పాలిట పెన్నిధిగా మచ్చలేని మహానేతగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నూజివీడు నియోజకవర్గం నాయకులు పర్వతనేని గంగాధర్ అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం పర్వతనేని మాట్లాడుతూ రాజకీయాల్లో కొత్త విధానం ఎన్టీఆర్ తీసుకురావడం వల్ల ప్రజల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని చెప్పారు. గతంలో రాజకీయాల్లో డబ్బున్న వారికే ప్రాధాన్యత ఉండేదని పేదలను సైతం రాజకీయాలలోకి తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల గుండెల్లో నిలిచిపోయారని చెప్పారు. అదేవిధంగా చనుబండ గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు ఆధ్వర్యంలో పోలవరంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చీపురుగూడెం లో చీకటి చెన్నారావు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలో ఆరుగొలను పేట జనార్దనవరం, చిత్తపూరు,సోమవరం తదితర గ్రామలలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు.

## ప్రతి గ్రామంలో ఈనెల 22న జైశ్రీరామ్ కార్యక్రమాలను చేపట్టాలి
### - వబిలిశెట్టి శ్రీవేంకటేశర్లు



భీమవరం జనవరి 18 ప్రభాతవార్త : ఈనెల 22న అయోధ్యలో రామ జన్మభూమిలో బలరామ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, 500 ఏళ్ల పోరాటం ఈనాటికీ సిద్ధించిందని, భారతజాతి యావన్మంది ఆనందోత్సాహాలు జరుపుకునే రోజు వచ్చిందని, ప్రతి గ్రామంలో ఈనెల 22న జైశ్రీరామ్ కార్యక్రమాలను చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ ఉత్తర ప్రాంత అధ్యక్షులు వబిలిశెట్టి శ్రీవేంకటేశర్లు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో బలరామ ప్రతిష్ట కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. శ్రీవేంకటేశర్లు మాట్లాడుతూ ఇప్పటికే దేశ వ్యాప్తంగా అక్షింతలు మారుమూల ప్రాంతాలకు కూడా అందించామని, 22న ఈ ఉత్సవానికి 150 సంప్రదాయాలకు సంబంధించి మాఠాదిపతులు, పీఠాదిపతులు వస్తున్నారని అన్నారు. చెట్లపల్లి జగన్మోహన్, చెరుకువాడ రంగసాయి, అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈనెల 22న ప్రతి ఇంటా 5 జ్యోతులు వెలిగించాలని, ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని అన్నారు.

## తణుకులో ఎన్టీఆర్ వర్ధంతి



అత్తిలి – జనవరి 18( ప్రభాత వార్త ):స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా తణుకు నియోజకవర్గంలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆరిమిల్లి రాధాకృష్ణ తనయుడు ఆరిమిల్లి నిఖిల్ రత్న ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో బుద్దాల బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో సినీ రంగం, రాజకీయ రంగంలో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడని అన్నారు. బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని , బీసీలకు అనేకమైన రాజకీయ అవకాశాలు కల్పించి బీసీలకు ఎన్నో పథకాలు పెట్టిన మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు, తెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఒమ్మి రాంబాబు, గుమ్మళ్ళ హనుమంతు, తాతపూడి మారుతిరావు, తామరపు పల్లపురావు , కుప్పాల ఇంద్ర దేవి, కరుటూరి కాశీ విశ్వేశ్వరరావు, కడియాల సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వేమన జయంతి



అత్తిలి – జనవరి 18( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో యోగి వేమన 99 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం వేమన విగ్రహాన్ని గోస్తనీ నదిలో స్నానం చేయించి ఊరేగింపు ఉత్సవం జరిపారు. వేమన చిత్ర పటాలను పల్లకిలో ఉంచి పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగివేమనను సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి , నిర్మాత అచ్చిరెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు వారిని సత్కరించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. కావిళ్లపై ఆహారాన్ని తీసుకువెళ్లి శునకాలకు కూడా అన్నదానం చేసారు. టీటీడీ వారి కోలాట భజన , కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. వేమన మందిరం వద్ద తీర్ధ మహెూత్సవం నిర్వహించారు.



## బియల్ వో లు సమర్ధవంతంగా పని చెయ్యాలి



పోడూరు, జనవరి 18,ప్రభాతవార్త: రానున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా సమర్థవంతంగా నిర్వర్తించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.టి. వి రాజేశ్వరరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులను తేలికగా భావించవద్దని జవాబుదారితనం కలిగి ఉండాలని అన్నారు. ఓటర్ల జాబితాను ఒకటికి రెండు సార్లు సరిచూసి లోపాలు ఉంటే పై అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పొప్పులు ఉంటే రాజకీయ పక్షాలు అడుగుతారని అందుకు తగు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఆర్. వి కృష్ణారావు, ఆర్ఐ కె రాంబాబు, యస్.ఎ త్రిమూర్తులు, డిప్యుటీ తహసీల్దార్ డి. రాజేష్ మండలంలోని వీఆర్వోలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## పోడూరు లో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి



పోడూరు, జనవరి 18,ప్రభాతవార్త: పోడూరు మండలం లోని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. ఈ వర్ధంతి సందర్భంగా టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, సినీ నటుడుగా ఆయన సాధించిన విజయాలను వివరించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోతెలుగుదేశం పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో .టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలోఉచిత మెగా షుగర్ వ్యాధి శ్యామలాదేవి



మొగల్తూరు జనవరి 18 ప్రభాతవార్త : యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరం ఈనెల 20వ తేదీ శనివారం కృష్ణంరాజు జయంతి సందర్భంగా స్థానిక అందే బాపన్న అండ్ బ్రదర్ జూనియర్ కాలేజీ నందు నిర్వహిస్తున్నట్లు రెబల్ స్టార్ కేంద్ర మాజీ మంత్రివర్యులు ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు సతీమణి ఉప్పలపాటి శ్యామలాదేవి తెలిపారు. గురువారం మొగల్తూరు గ్రామంలో రెబల్ స్టార్,కేంద్ర మాజీ మంత్రి యువి కృష్ణంరాజు స్వగృహంలో ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. షుగర్ వ్యాధి బాధితులు శిబిరాన్ని సద్వినియోగపరుచుకొనవలసినదిగా ఆమె కోరారు. ప్రముఖ డయాబెటిక్ ఫుడ్ సర్జన్ డాక్టర్ వేణు కవర్తపు వారి ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి ఉన్నవారికి పాదాల పగుళ్లు పుండ్లు గాయాలు స్పర్శ కోల్పోవడం లక్షణాలు కనిపిస్తే ఈ క్యాంపులో సీనియర్ డాక్టర్లను సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు

# సీసలిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## (21 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థినీ విద్యార్థులు)



కాళ్ల జనవరి 18, (ప్రభాతవార్త) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులంతా తమకు పాఠాలు చెప్పిన గురువులను సత్కరించుకున్నారు. విద్యార్థులందరిమాట ఒకే మాట చదువు చెప్పిన గురువులకు వందనం... మీ దయవల్ల మేమందరం ఉన్నతులుగా ఎదిగాము.. సంక్రాంతి పండుగకు చిన్నప్పుడు కలిసిమెలిసి చదువుకున్నస్నేహితులు అంతా ఒకే చోట కలుసుకోవడంతో ఆనందంగా ఉంది... ఏరా పవన్ ఏం చేస్తున్నావ్ రా? ఏరా కోయి బాగున్నావా? అంటే ఏంటి చిన్నప్పుడు అన్నలు మాట్లాడేవాడు వాడు ఇప్పుడు రాజకీయాల్లో ఎంతో ఎత్తు ఎదిగాడు. ఏంటి టీడీపీ మండల యూత్ నాయకుడవంటగా సూపర్ రా.. వ్యాపారంలో బాగా స్థిరపడ్డావంట కదా ఎలా ఉంది.. ఒరేయ్ అంతా నీ ద్రోణాచెబిలాఉంది, నీ స్నేహితులను మమ్మల్ని మర్చిపోకురోయ్.. నీవు రాజకీయంగా బాగా ఎదగాలని కోరుకుంటున్నాము మన బ్యాచ్ 40 మందిలో రాజకీయంగా ఉంది నువ్వే రోయ్.. జయ నేను గుర్తున్నానా నీతో సోషల్ సబ్జెక్టులోపోటీ పడేవాడిని, నీతో లెక్కలు సబ్జెక్టులో రమేష్ పోటీపడేవాడు గుర్తుందా.. నేను సంతని అదే సంతోష్ కుమార్ని నేను చార్టెడ్ అకౌంట్ గా స్థిరపడ్డాను. అని ఒకరికొకరు ఎంతో ఆప్యాయతతో అనురాగంతో పలకరించుకుంటూ ఆనందగా 2002–2003 సంవత్సరం సీసలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివినటు పూర్వ విద్యార్థులంతా పులకించిపోయారు. మండలంలోని సీసలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. విద్యార్థులంతా కలిసి ఆనాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులందరిని పేరుపేరునా సత్కరించి ఆనాడు వారు ఏ విధంగా బోధించేవారు పాఠశాలలో ఎలా ఉండేవారు అనే విషయాన్ని ముచ్చటించుకుని ఆనందం వ్యక్తపరిచారు. సూరిబాబు మాస్టారు లు చెప్పిన తెలుగు పద్యాలు మరొకసారి వినిపించి అందరిని ఆనందపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలలో ఏవిధంగా ఉండేవారో చర్చించుకుని ఆనందించారు. చిన్ననాటి తీపి గుర్తులు ఎన్నటికీ మరవపోమని వివరు ఎక్కడ ఉన్నా ఎంత ఎత్తు ఎదిగిన ప్రతి సంవత్సరం ఏదో ఒక రోజు అందరం ఒకసారి కలుసుకోవాలని తీర్మానించుకున్నారు. ఒకరికొకరు చిన్ననాటి తీపి గుర్తులు స్మృతి పదం లోకితెచ్చుకున్నారు. ఆట పాటలు, విందు వినోదాలతో కుటుంబాల సమేతంగా ఆత్మీయసమ్మేళనం నిర్వహించుకున్నారు. అందరం ఏదో వృత్తుల స్థిరపడ్డాం. మీరు ఆనాడు మాకు నేర్పిన విద్య పదే పదే గుర్తు చేసుకుంటున్నాం జీవితంలో ఎంతో ఉపయోగపడిందని పదేపదే గురువులకు తెలియజేశారు. ఈ విధంగా అందరం ఒక చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

# అన్నపనేని వారి గూడెం పచ్చనగరం గ్రామాలలో వికసిత భారత్ సంకల్ప మహాసభలు.



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 18.... లింగపాలెం మండలం, అన్నపనేనివారి గూడెం పాచా నగరం గ్రామంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్వి మురళీకృష్ణ డిప్యూటీ తాసిల్దార్ సునీత అన్నపనేని వారి గూడెం సర్పంచ్ దొడ్డిగ్గ రమేష్, పాచ్చనగరం సర్పంచ్ తమ్ముండ్రు మోహన్ రావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు , చింతలపూడి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనరు, వంటెడు పిప సదస్సారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగం లో సన్న చిన్న కారు రైతులకు మునగ 20 సెంట్లు నుండి ఒక ఎకరం వరకు రెండు సంవత్సరములకు లు 101514 రూపాయి లు గులాబి తోట కు 20 సెంట్లు నుండి ఒక ఎకరం వరకు తీసుకున్నట్లయితే రెండు సంవత్సరములకు 192500 రూపాయలు మలి తోటను 20 సెంట్లు నుండి ఒక ఎకరం వరకు రెండు సంవత్సరములకు 109672 రూపాయలు ఇస్తారని అన్నారులింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ చింతలపూడి అగ్రికల్చర ఏడి బందారు నాగ కుమార్ అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీకృష్ణ వివిధ మండల శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది వాలెంటరు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమావేశ మందిరంలో జ పి డి పి శిక్షణ తరగతులు

లింగపాలెం ప్రభాతవార్త జనవరి 18: లింగపాలెం మండలంలోని పంచాయితీలలో గ్రామసభలు ద్వారా ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అన్నారు గురువారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారుఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధికి సర్పంచ్ తో పాటు కార్యదర్శి కూడా సహకరించాలని అన్నారు ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను పంచాయతీ సభ్యులతో మాట్లాడి అందరూ సహకరించాలని అన్నారు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ ఎంపీడీవో ఆశీర్వాదం ఈ ఓ ఆర్ డి రత్న కుమార్ ఆర్డబ్ల్యూఎస్



ఏఈ వీరాంజనేయులు సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు

# పేదలందరికి ఇళ్లు కింద 22,244 మంది లబ్ధిదారుల ఖాతాల్లో

## రూ.2.98 కోట్లు నగదు జమ

ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లాలో నవరత్నాలు–పేదలందరికి ఇళ్ళు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 22,244 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.2.98 కోట్లు నగదు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద లబ్ధిదారుల ఖాతాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్ నుంచి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో హౌసింగ్ డైరెక్టర్ ఘంటా సంధ్య, హౌసింగ్ పిడి కె.రవికుమార్, డీఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 22,844 మంది లబ్ధిదారులకు మొదటి విడత వడ్డీ రాయితీగా రూ.2.98 కోట్లు నగదు జమకు సంబంధించి లబ్ధిదారులకు జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ, కలెక్టర్ వెంకటేష్ లు మెగా చెక్కును అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాకు 83 వేల 825 గృహాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన–వైఎస్ఆర్ బీఎల్సి (పట్టణ) పథకంలోను 15,049 గృహాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజనా–వైఎస్ఆర్ (గ్రామీణ) పథకంలోను వెరశి 98,874 గృహాలు రూ.1779.93 కోట్ల ప్రాజెక్ట్ విలువతో మంజూరు కాబడిన 29080 గృహాలు పూర్తి అయ్యాయని, మిగిలిన గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.708.78 కోట్లు ఖర్చు అయిందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా వడ్డీ రాయితీగా 22,844 మంది కి రూ.2.98 కోట్లు మంజూరు చేయబడ్డాయన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



మాట్లాడుతూ సొంత గృహం లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం, గృహ నిర్మాణాలను ప్రభుత్వం ఆర్థిక చేయూత నందిస్తున్నదన్నారు. అదే విధంగా పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే నగదుతో పాటు స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులుగా ఉన్న మహిళలందరికీ ప్రభుత్వం అధనపు రుణాలను మంజూరు చేస్తున్నదన్నారు. ఆ రుణాలపైన వడ్డీ సొమ్మును లబ్ధిదారులకు భారం కాకూడదని ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తోందన్నారు. గృహ నిర్మాణ యూనిట్ విలువ 1.80 లక్షలతో పాటు స్వయం సహాయక సంఘాల ద్వారా ఒకోక్క ఇంటికి రూ.35 వేల రూపాయలను పావలా వడ్డీతో అధనంగా స్వయం సహాయక బృందాల ద్వారా 72820 మంది లబ్ధిదారులకు రూ.256.54 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వయం సహాయక బృందాల ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

వేలేరుపాడు:జనవరి 18ప్రభాత వార్త : వేలేరుపాడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ అధ్యక్షతన జరిగిన జయహో బిసి సమావేశంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు మరియు రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేష, బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొండపల్లి రవి, జోగుబోయిన సాంబాలు, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు దోశాల నాగేశ్వరరావు, బిసి సెల్ మండల అధ్యక్షులు సరిహద్దు వీర్రాజు, బిసి సెల్ నియోజకవర్గం నాయకులు కొమ్మన వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసి గార్లు హాజరయ్యి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అని, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందని, బిసిలకు పదవులు కల్పించిందని, కానీ వైసిపి పాలనలో బిసిలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని, పదవులు ఇచ్చామని అని చెప్పుకుంటూ గొప్పలు చెప్పుకుంటున్న జగన్ రెడ్డి వాళ్లకు కనీసం ఆఫీసులు కానీ, ఫర్నిచర్ కానీ, జీతాలు కానీ లేవని బిసిల ద్రోహి జగన్ అని, రాష్ట్రంలో మునెప్పుడూ జరగని రీతిలో బిసిలపై దాడులు చేస్తున్నారని, బిసిలకు రక్షణ లేకుండా పోయిందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తామని మ్యానిఫెస్టో లో పెట్టడం జరిగింది. కనుక ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయి వరకు వెళ్లి బిసిలపై జగన్ రెడ్డి పాలనలో జరుగుతున్న అన్యాయం గురించి వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ఎన్నికల సమీపిస్తున్న వేళ అందరూ కష్టపడి పనిచేసి పార్టీకి మండలంలో మంచి మెజారిటీ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కురిమెళ్ళ సుధాకర్, చాపర్ల శ్రీను, అమరవరపు వెంకన్న, కోటిపల్లి ముత్యాలరావు, భాషా,పోసియ్య పాల్గొన్నారు...



# లక్కవరంలో ఎన్టీఆర్ వర్ధంతి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని లక్కవరం, వేగవరం, పంగిడిగూడెం తదితర గ్రామాల్లో స్వర్గీయ ఎన్టీ రామారావు 28వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. లక్కవరం ఎన్టీఆర్ సెంటర్‌లోని విగ్రహంతో పాటు, బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా చింతలపూడి మాజీ ఎ మ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం లక్కవరం పీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. వేగవరంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఆలపాటి దుర్గారాంప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు తదితరులు పాల్గొన్నారు. దేవులపల్లి, పంగిడిగూడెం, టెక్కినవారిగూడెం తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

## పేద మహిళలకు ఆర్థిక సహాయం




గణపవరం ప్రభాతవార్త జనవరి18: గ్రామంలో పేద మహిళలకు, వృద్ధులకు ఏదో చేయాలని తపంతో ఆయన సొంత డబ్బుతో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ప్రతి ఏడాది పేద మహిళలకు వృద్ధులకు బట్టలు పెట్టాలని సంకల్పంతో గణపవరం మండలం పిప్పర గ్రామానికి చెందిన పార్టీలకు రాజకీయాలకు కుల మతాలకు అతీతంగా గ్రామంలో అందరివాడుగా పిలవబడుతున్న కొలనువాడ సుబ్బరాజు, ఆయన సతీమణి లక్ష్మీ కుమారి దంపతులు చే ఈ ఏడాది 250 మంది పేద మహిళలకు నగదు రూపంలో వారికి అందజేశారు. అనంతరం గ్రామంలో శివాలయం వద్ద ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సుబ్బరాజును పలువురు గ్రామస్తులు అభినందించారు.

## చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ



పెనుమంట్ర–ప్రభాతవార్త : పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో విజయవాడలో ఈనెల 19వ తేదీన అంబేద్కర్ విగ్రహంను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న సందర్భంగా చలో విజయవాడ పోస్టర్ ను మాజీమంత్రి, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ పేదల పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉన్న ప్రేమకు నిదర్శనం అంబేద్కర్ భావజాలమే అని అన్నారు. ప్రతి ఒక్కరు చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆచంట నియోజక వర్గంలో ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు



గణపవరం ప్రభాతవార్త జనవరి 18: పేదవారికి అసలైన సంక్షేమాన్ని అందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అని గణపవరం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు అన్నారు. గురువారం ఎన్టీ రామారావు 28 వ వర్ధంతి సంధర్భంగా గణపవరం పట్టణంలో సురేంద్ర కుమార్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కుమారి థియేటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ కాంచ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు తోట శ్రీను, కాపారం చిన్న,షేక్ బషీరుద్దీన్, కడగళ్ల చిన్న, పల్లి వెంకటేశ్వరరావు, అడబాల శ్రీనివాసరావు, వడ్లమూడి రాంబాబు, గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షనర్స్ కు జీవన ధృవీకరణ పత్రాలు అందించాలి

భీమవరం జనవరి 18ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షనర్స్ కు జీవన ధృవీకరణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్) సమర్పణ గురించి అవగాహన కల్పించాలని భీమవరం ఎస్ టివో అల్లూరి రవివర్మ అన్నారు. భీమవరం ఎస్ టి వో కార్యాలయం వద్ద శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో పెన్షనర్స్ కు జీవన ధృవీకరణ పత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. 1-1-24 నుంచి 29-2-24 లోగా ఈ సర్టిఫికెట్ అందించాలని, చాలామంది అవగాహన రాహిత్యంతో ఉంటున్నారని, సదురు సర్టిఫికెట్ ను సబ్ ట్రెజరరీ కార్యాలయంలో గానీ ఇంటర్ నెట్ ద్వారా గాని 63026 18446 కు సంప్రదించవచ్చునని అన్నారు. జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి జేమ్స్, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ ట్రెజరర్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి

గణపవరం ప్రభాతవార్త జనవరి18: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, ఆర్థిక శాస్త్రవేత్త, అధ్యాపకుడు, రాజకీయనేత, సంఘసంస్కరణ, అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తిని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అన్నారు. గురువారం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో కళాశాలల విద్య శాఖ కమిషనర్ వారి ఉత్తర్వులు మేరకు "సామాజిక సమతా సంకల్పం"లో భాగంగా కళాశాలలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ గురించి ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్



జి వెంకట్రావు, డాక్టర్ కె స్వరూప రాణి, శ్రీనివాసరావు, మెయిన్ అన్సారి, కె.వి గణేష్, బాల మణికంఠ, రేవతి, స్వాతి, డాక్టర్ జి వెంకటరమణ, పి భాస్కరరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే మోడీ లక్ష్యం

పెనుమంట్ర, జనవరి–18, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్క పేదవాడికి అందించడమే ప్రధాని మోదీ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ పేర్కొన్నారు. ఆచంట మండలం వల్లూరులో గురువారం నిర్వహించిన వికసిత్ సంకల్ప భారత్ యాత్రలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో కేంద్ర పథకాలపై అవగాహన అవసరం ఉందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికీ రూ.5.00 లక్షల వరకు వైద్యం చేకూరుతుందని తెలిపారు. వల్లూరు గ్రామంలో సుమారు 1800 కార్డులు జారీ చెయ్యడం జరిగిందని అన్నారు. మహిళల స్వయం సహాయక సంఘాలకు డ్రోన్లు అందించి వారి అభ్యున్నతికి ప్రధాని పాటు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని



డ్రోన్లను అందించనున్నారన్నారు. తద్వారా వారు మంచి ఉపాధి పొందుతారన్నారు. కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షుడు ముచ్చర్ల నాగ సుబ్బారావు, ధార్మిక సెల్ కన్వీనర్ హరి శివరామకృష్ణ, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పంచాయతీ సెక్రటరీ జి.వి.వి సత్యనారాయణ, వీఆర్వోలు డి.వి.వి వెంకట చలం ,నాగేశ్వర రావు సర్పంచ్ నేలపూడి బేబీ, వార్డు మెంబర్ ఇందు సితల్ తదితరులు పాల్గొన్నారు.

# బొక్కవారిపాలెంలో ముగ్గుల పోటీలో ప్రతి వారికి ప్రోత్సాహక బహుమతి

మొగల్తూరు జనవరి 18 ప్రభాతవార్త: మొగల్తూరు మండలం కే.పీ.పాలెం నార్త్ గ్రామం బొక్కవారిపాలెంలో శ్రీరామాలయం నందు సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం రాత్రి మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహణ కమిటీ సభ్యులు జరిపారు. ముగ్గుల పోటీలలో మొదటి విజేత బొక్క లక్ష్మి కి వాటర్ ఫిల్టర్ కర్నూలు కడలి సురేష్ కుమార్, ద్వితీయ విజేత బొక్క రమా నాగదేవికి మిక్సీ బొక్క శ్రీనివాసు, మూడో బహుమతి దొంగ ముత్యాల వల్లికి ఇత్తడి బిందె బొక్క ఏడుకొండలు (మాజీ ఎంపీటీసీ), నాలుగో విజేత కవురు దుర్గకి డిన్నర్ సెట్ బొక్క మహేష్, ఐదో విజేత బొక్క నాగలక్ష్మి కు స్టీల్ బిందె బొక్క తాతయ్య చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ముగ్గుల పోటీల కమిటీ సభ్యులు బొక్క హనుమంతరావు, ఎనిమిదో వార్డు సభ్యులు బొక్క రాధాకృష్ణ, బొక్క శ్రీనివాస్ బొక్క



పెద్దిరాజు బొక్క శ్రీనివాస్ బొక్క నరసింహారావు, మాజీ ఎంపిటిసి బొక్క ఏడుకొండలు తదితరులు ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న 75 మంది మొత్తం మహిళలకు కమిటీ సభ్యులు హాట్ బాక్సులు పంపిణీ చేశారు. పోటీలలో బొక్క వారి పాలెం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికల శిక్షణ త్వరితంగా పూర్తిచేయాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జనవరి 18 ప్రభాతవార్త : రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి అన్ని విభాగాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఎన్నికల అధికారులతో సమావేశమై ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించే వివిధ శిక్షణా కార్యక్రమాలపై మాస్టర్ ట్రైనర్స్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను అధికారులు సిబ్బంది సమిష్టి కృషితో పగడ్బందీగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. దీనిలో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండాక్ట్ అప్లికేషన్లు, పోస్టల్ బ్యాలెట్, వివిధ మీడియా ప్రసారం ఆధ్వర్యంలో ప్రసారం అయ్యే ప్రతికూల వార్తలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలు లెక్కింపు, తదితర అంశాలపై సంబంధిత సిబ్బందికి శిక్షణను త్వరితగతిన పూర్తిగా చేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె చెన్నయ్య, సిపివో కె శ్రీనివాస రావు, డి ఆర్ డి ఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, డ్వామా పిడి యస్టివి రాజేశ్వర రావు, డియస్పీ సి శరత్ రాజకుమార్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఇఇ లు పి శ్రీనివాస రావు, కె శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇఇ కె దుర్గా రామ స్వామి, ఏఏవో డి సావిత్రి, ఎలక్షన్ తహాశీల్దారు వై దుర్గా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి

పెనుమంట్ర, జనవరి–18, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర తాహాశీల్దార్ కార్యాలయం వద్ద 38 వ రోజు అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా విజయవాడ నిరవధిక నిరాహార దీక్షకు సంఘీభావంగా మండలం నుంచి కొంత మంది అంగన్వాడీలు వెళ్ళారు. ఈ సమ్మెను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి చిన్న వీరభద్రం మాట్లాడారు. అంగన్వాడీలు సమ్మె 38వ రోజు కొనసాగుతున్న కనీసం ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండల సహాయక కార్యదర్శి ఎం సాయి మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పద్మవతి, అక్షిత, చంద్రకళ, సూర్య ప్రభ కనకదుర్గ, రమణ, దుర్గ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు, కే పీ ఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు.

# ఎంపి రఘురామకృష్ణంరాజుని సత్కరించిన బిసి నాయకులు

భీమవరం జనవరి 18 ప్రభాతవార్త :నరసాపురం పార్లమెంట్ సభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజుని టిడిపి బిసి సాధికారత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు, నాగలక్ష్మి దంపతుల అధ్వర్యంలో టిడిపి బిసి నాయకులు గజమాలతో సత్కరించారు. జగన్ పాలనపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక ఎంపి కృష్ణంరాజునేనని, జగన్ అవితిని వ్యతిరేక పాలనపై ఎదురొడ్డి పోరాటం చేస్తున్నారని, రానున్నది మిత్ర పక్షమైన టిడిపి, జనసేన పార్టీ లేనని గంటా నాగలక్ష్మి, త్రిమూర్తులు అన్నారు. కార్యక్రమంలో గంటా వెంకట వినిత, బొమ్మిడి



వెంకటేశ్వరరావు, బొమ్మిడి ప్రసాద్, మైలబత్తుల ఐజాక్ బాబు, యలమంచిలి శ్రీను, వినాయక్, రమణ, మణి దుర్గ, యలమంచిలి వాసు, యలమంచిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వెలగలేరులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

పెనుమంట్ర, జనవరి–18, ప్రభాతవార్త: మండలంలోని వెలగలేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను బుధవారం కరపత్రాలు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు మరియు బూత్ కన్వీనర్ సర్వసిద్ధి మరిడయ్య, రొబ్బి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బిసిల రాజ్యం జగనన్నకే సాధ్యం!

## సామాజిక న్యాయ రూపశిల్పం నేడు ప్రారంభిస్తాం

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీల రాజ్యం జగనన్నకే సాధ్యపడుతుందని , సమాజంలో ఉన్నటువంటి ప్రజలు, పౌరుల అవసరాలన్ని తీర్చిదిద్దగలిగే శక్తివంతులు బీసీలని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరంలో మత్సకారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత మంత్రి మత్స్యకారులు, స్థానిక నాయకులతో కలిసి ధవళేశ్వరం బస్టాండ్ నుంచి జక్కంపూడి కళ్యాణమండపం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జిల్లా ఇంచార్జి మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ నేటి ప్రజా జీవనంలో అన్ని అవసరాల్లోనూ బలహీన వర్గాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. బీసీలు సమాజంలో వెనుకబడిన వారు కాదన్నారు. వారొక వెన్నుముక లాంటి వారని గుర్తించిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అని అభివర్ణించారు. పేదవాడు, సంపన్నుడు అనే బేధం లేకుండా దేశ సంపద అందరకీ సమానంగా చేర్చిన నాడే జీవితానికి భద్రత, భరోసా ఉంటుందన్నారు. ఆ లక్ష్యంతోనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందించారన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం 6గంటలకు విజయవాడ నడి ఒడ్డున సీఎం జగన్ చేతులమీదుగా ఆవిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు జగనన్న ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందారన్నారు. సంక్షోభాలను కూడా అధిగమిస్తూ భరోసాతో కూడిన జీవనం సాగిస్తున్నారన్నారు. పంచ భూతాత్మకమైన భూమిలో నీటిమీద ఆధారపడిన నీటినే నమ్ముకుని జీవిస్తున్న గంగపుత్రులు మత్స్యకారులన్నారు. ధవళేశ్వరంలో మత్స్యకార సోదరులకు ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేరవేసిందన్నారు. వారు ఆర్థికంగా బలపడేందుకు మరిన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయానికి రూపశిల్పమైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ తర్వాత రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ప్రారంభించనున్నట్లు మంత్రి వివరించారు.

భారత సంతతి ఆచరించ తగిన గ్రంథం రాజ్యాంగం అని అటువంటి రాజ్యాంగ విలువలకు కట్టుబడి పాలన సాగిస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత్స్యకారులు , తదితరులు పాల్గొన్నారు.

# కోడి కత్తి శ్రీనును తక్షణం విడుదల చేయాలి

## - శ్రీను ఆమరణ దీక్షకు మద్దతుగా మాజీ ఎంపి హార్షకుమార్ దీక్ష



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** కోడి కత్తి శ్రీనును తక్షణం విడుదల చేయాలని అతనిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలంటూ మాజీ ఎంపి హర్షకుమార్ రాజమండ్రిలోని ఆయన స్వగృహం వద్ద కోడి కత్తి శ్రీను తల్లి, సోదరుడు చేపట్టిన ఆమరణ దీక్షకు మద్దతుగా ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా హర్షకుమార్ మాట్లాడుతూ కోడి కత్తి శ్రీను జైలులోనూ, వారి కుటుంబ సభ్యులు విజయవాడలోనూ గురువారం నుండి ఆమరణ దీక్ష చేపడుతున్నామని, గత ఐదు సంవత్సరాలుగా శ్రీను జైలులోనే ఉంచి చిత్ర హింసలకు గురి చేస్తున్నారన్నారు. బెయిల్ కూడా ఇవ్వడం లేదన్నారు. శ్రీను జైల్లోనూ తాము బయట ఆమరణ దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారని వారికి మద్దతుగా తాను ఆమరణ దీక్ష చేపడుతున్నానని ప్రకటించారు. ముందుగా స్థలం ప్రకటిస్తే పోలీసుల నిర్బంధం చేస్తారని తాను ప్రకటించలేదని హర్షకుమార్ తెలిపారు. తక్షణం సీఎం జగన్ కోర్టుకు వెళ్లి సాక్ష్యం చెప్పాలని లేని పక్షంలో ఆయనకు ఎన్బిడబ్ల్యూ ఇచ్చి అరెస్టు చేసి కోర్టుకు తీసుకువెళ్లాలంటూ హర్ష కుమార్ డిమాండ్ చేశారు. కోడి కత్తి చిన్న గీత గీసుకుంటేనే పోలీసులు సెక్షన్‌లో మార్పు చేసి కేసు నమోదు చేశారని, కనీసం జగన్ ఒక గంట కూడా హాస్పటల్లో చికిత్స పొందలేదన్నారు. అటువంటిది ఐదు సంవత్సరాల పాటు శ్రీనును జైల్లో ఉంచటం చాలా దారుణమన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఏ ఒక్క కేసు విచారణకు రాకుండా తాత్సర్యం చేస్తున్నారని విమర్శించారు.

వెంటనే బేషరతుగా కోడికత్తి శ్రీనును విడుదల చేయాలన్నారు.

తన నియోజకవర్గంలో కోడి కత్తి శ్రీనుకు, వారి కుటుంబ సభ్యులకు తన మద్దతు పూర్తిగా ఉంటుందని హర్ష కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హర్షకుమార్ దీక్షా శిబిరంకు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో చేరి తమ మద్దతు ప్రకటించారు.

# విడపనకల్లులో రూ.1.75 కోట్ల నగదు పట్టివేత



**అనంతపురం, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి** అనంతపురం జిల్లా విడపనకల్ల మండల కేంద్రంలో ఉన్న చెక్‌పోస్టు వద్ద పోలీసులు చేపడుతున్న తనిఖీలలో రూ.1.75 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్పలు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు చెందిన క్రిష్ణారెడ్డి తల్లని వెర్నా కారులో బళ్లారి వెళ్తున్నారు. గురువారం ఉదయం విడపనకల్లు చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ ఖాజాహుసేన్, సెబ్ ఎస్ఐ రమణారెడ్డిలు తనిఖీలు చేపడుతున్నారు. వీరి వాహనాన్ని ఎస్ఐలు తనిఖీలు చేపట్టాగా 1.75 కోట్ల రూపాయలు పట్టుకున్నారు. ఈ డబ్బుకు ఎలాంటి ఆధారాలు చూపించలేదు. బెంగుళూరులో స్థలం కొనుగోలుకు వెళ్తున్నామని, దాని కోసం ఈ నగదును తీసుకళ్తున్నామని చెప్పారు. కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో డబ్బును తరలిస్తున్న డబ్బును, కారును పోలీసులు సీజ్ చేశారు.

# మంగళగిరిని అభివృద్ధి పట్టాలెక్కిస్తాం

## - తటస్థ ప్రముఖులతో భేటీలో నారా లోకేష్

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అవకాశాలున్నప్పటికీ కనీసం మంచినీటి సౌకర్యం లేని మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఇందుకోసం అన్నివర్గాలు కలిసి రావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. మంగళగిరి పరిధిలోని తటస్థ ప్రముఖులతో లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. గురువారం ఆయన మంగళగిరికిచెందిన ప్రముఖులు పొట్టి గిరిజ, ప్రగడ రాజశేఖర్, తెంపల్లి రాఘవేంద్రరావుల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకునానరు. తొలుత మంగళగిరి 32 వార్డులో నివాసంఉంటున్న వైద్య దంపతులు డాక్టర్ పొట్టి గిరిజ, డాక్టర్ పొట్టి ఆదినారాయణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఆదినారాయణ సోదరులు కిరాణా మర్చంట్స్ ఎదుర్కొంటున్న వృత్తి పరమైన సమస్యలను లోకేష్ తెలుసు కున్నారు.. రాబోయే రోజులో నియోజక వర్గంలో వైద్యసేవలు విస్తృతం చేయటానికి డాక్టర్ గిరిజ, ఆదినారాయణల సహకారం తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా చేనేతలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను లోకేష్ సంబంధిత రంగాలకు చెందిన వారిని ఆరా తీశారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాక తొలి ప్రాధాన్య చేనేత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమేనని అన్నారు. మంగళగిరి అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. అన్నిరకాల వనరులు, అవకాశాలున్న మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఇందుకు అన్నివర్గాలుకలిసి రావాలని లోకేష్ కోరారు.



# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుదిశలా చాటిన ఎన్టీఆర్

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగునాట సంక్షేమ రాజ్యానికి మొట్టమొదట శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత ఎన్టీరామారావు అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకుని ఆయనకు ఘనంగా అంజలి ఘటించారు.. ఎన్టీఆర్ మరణించి 28 ఏళ్లు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలేదేవుడు, సమాజమే దేవాలయం అని నినదించారని తెలిపారు. ఉమ్మడి ఎపికే కాదు దేశానికి సంక్షేమాన్ని పరిచయంచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. రైతులకు రూ.50కే హార్స్‌పవర్ విద్యుత్ ఇవ్వటంతోపాటు వృద్ధాప్య పెన్షన్ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో ఎన్టీఆర్ కొలువయ్యారన్నారు. రాజకీయాల్లో మహానాయకుడిగా, వెండితెరపై రారాజుగా వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకానిన ప్రపంచ నలుదిశలా చాటారన్నారు.. నేడు జగన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలు దోపిడీకి, వంచనకు గురవుతున్నాయన్నారు.. రాక్షస పాలనకు చరమగీతం పాడి ఎన్టీఆర్ కలలుగన్న రామరాజ్యం స్థాపనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులమవుదామని పిలుపునిచ్చారు. వచ్చేఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుదామని పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలు ఎన్‌టిఆర్‌తోనే వచ్చాయి

## బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు



**బొబ్బిలి:జనవరి18ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అన్న నందమూరి తారకరామారావు తోనే వచ్చేయని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు తన రాజకీయ గురుభక్తిని చాటు కొన్నారు. గురువారం దివంగతనేత తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అద్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని పుర్కరించుకొని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు గ్రామంలో ఉన్న శిలా విగ్రహానికి పూలమాలవేసి అంజిలి ఘటించారు. అనంతరం నాకు రాజకీయ గురువు ప్రపంఛ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,నందమూరి 28వ వర్ధంతి కార్యక్రమం మాపక్కిగ్రామంలో నిర్వహించడం నాకు చాలానందంగా ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం ఎన్‌టిఆర్ అప్పటిలో ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజా రంజకమైన పాలన సాగించారని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఇప్పటి వైఎస్ జగన్‌మోనరెడ్డి కూడా ప్రజలకు సంక్షేమంకు ఆనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తూన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి శంబంగిలక్ష్మి, చింతాడ సర్పవచ్ బంకురుతిరుపతిరావు , ఎంసి చైర్మన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉల్లికల్లు హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

## - శిక్షపడేందుకు కృషి చేసిన సిబ్బందికి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లను ఎస్పీ సన్మానం

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో** శింగనమల మండలం ఉల్లికల్లు గ్రామంలోకి చిన్న చౌడప్ప హత్య కేసులో (సిఆర్ నెంబర్ 24/2018 యు/ఎస్ 324, 307, 302, 109 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి అండ్ సెక్షన్ 25 ఆఫ్ ఆర్మ్, శింగనమల పిఎస్) నలుగురికి జీవిత ఖైదు విధిస్తూ ఈ నెల 8వ తేదిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ తీర్పు నిచ్చిన విషయం విధితమే. ఈ నలుగురిలో కీలక నింధితుడికి రెండు జీవిత కాలాల శిక్ష కూడా విధించారు. ఈ కేసులో నింధితులకి శిక్ష పడేందుకు కృషి చేసిన జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్.మల్లిరెడ్డి, కానిస్టేబుళ్లు బి.రామ్మోహన్, సుంకన్నలను జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## జగనన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో** సామాజిక సమీకరణలో భాగంగా శింగనమల మండలం సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన యం.వీరాంజనేయులును శింగనమల సమన్వకర్తగా పార్టీ అధిష్టానం ప్రకటించింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సామాజిక సమీకరణలో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్తల మార్పును స్వాగతిస్తున్నాము. ముఖ్యమంత్రి మాటకు కట్టబడి ఒక నిరుపేద ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యం.వీరాంజనేయులును జగనన్న సమన్వయకర్తగా నియమించడం హర్షిస్తున్నామన్నారు. సమన్వయకర్తగా నియమించిన యం.వీరాంజనేయులుకు సహకరిస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో వికసిత్ సంకల్పయాత్ర: కేంద్రమంత్రి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** ంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార తెలిపారు. గురువారం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార, కాకినాడ ఎంపి వంగా గీత, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధానమంత్రి సంకల్పమని ఆయన అన్నారు. దీనికోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతీ పేదవాడికి చేర్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం 15వ తేదీన జార్ఖండ్‌లో ప్రధానమంత్రి ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.

# చెల్లెలు షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్థానికి హాజరైన సిఎం జగన్ దంపతులు

**విజయవాడ,జపవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ సతీసమేతంగా హైదరాబాద్‌లో తన సోదరి షర్మిల్ కుమారుడు,తన మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధ వేడుకకు హాజరయ్యారు,. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో హైదారాబాద్ చేరుకున్న సీఎం జగన్,ఆయన సతీమణి భారతీలు గండిపేటలో జరిగిన మేనల్లుడు రాజారెడ్డి, ప్రియల నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొని కాబోయే వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన అన్న సీఎం జగన్‌కు షర్మిల అత్యంత ఆనందంతో ఆయనకు స్వాగతం చెప్పారు.తరువాత మేనల్లుని వివాహ నిశ్చితాక్ష కార్యక్రమంలో సీఎం జగన్ దంపతులు సంప్రదాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మేనల్లుడిని,అతని కాబోయే భార్యను ఆయన ఆశీస్సులు అందించారు.తరువాత ఆయన హైదారాబాద్ నుంచి విజయవాడకు బయలు దేరారు.జగన్ హైదారాబాద్‌కు చేరుకోగానే ఆయనకు అభిమానులు భారీగా స్వాగతం పలికారు.మేనల్లుని వివాహ నిశ్చితార్ధ కార్యక్రమానికి గోల్కొండ రిసార్ట్ వద్ద జగన్ అభిమానులు ఆయనకు అనుకూల నినాదాలు చేసారు.కుమారుని నిశ్చితార్ధ కార్యక్రమానికి రావడం పట్ల షర్మిల ఆనందం వ్యక్తం చేసారు.అన్నను షర్మిల,ఆమె భర్త అనిల్‌కుమార్ ఆప్యాయంగానే పలుకరిస్తూ కార్యక్రమానికి వచ్చిందినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎం జగన్ తల్లి ఆప్యాయంగా ముద్దాడారు. అనంతరం రాజకీయంశాల్లో బీజీ కారణంగా చెల్లెలు షర్మిలకు తెలిపి జగన్ దంపతులకు తెలిపారు.మేనల్లుడి కాబోయే అత్తమామలు సీఎం జగన్ అత్యంత ఆప్యాయంగా పలుకరించారు.ఈ కార్యక్రమానికి ముందు షర్మిల మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ వైఎస్సార్ గౌరవం ఉన్నందునే తాను కాంగ్రెస్‌లోకి వచ్చానన్నారు.

ఈ రోజు జరుగుతుంది,కుటుంబ కార్యక్రమని దయతో తనకు సహకరించలని మీడియాను ఆమె అభ్యర్ధించారు. షర్మిల కుమారుని నిశ్చితార్ధం కుటుంబవాతావరణంలో ఆహ్లాదకరంగా జరిగింది.



మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధ కార్యక్రమంలో తల్లి విజయమ్మ,చెల్లెలు షర్మిల

# రైల్వే లోకో రన్నింగ్ ఖాళీలను తక్షణం భర్తీ చేయండి

## - డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట ఎఐఎల్‌ఆర్‌ఎస్ఎ ధర్నా

**గుంతకల్లు రైల్వే, జనవరి 18 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న లో కో రన్నింగ్ విభాగం ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని అఃల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోషియేషన్ డిమాండ్ చేసింది. స్థానిక డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట గురువారం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుతం అమలులో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12 నుంచి 19 వరకు వారం రోజులపాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్న జాతీయ పెన్షన్ పథకాన్ని రగ్గు చేసి,
పాత పెన్షన్ పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని కోరారు. పనిగంటల ఉపాధి నియమ నిబంధనలు మేరకు 46 గంటల పిరియాడికల్ రెస్ట్ విధానాన్ని అమలు చేయాలని, నిర్ణీత కాల వ్యవధి కంటే అధజకంగా పనిచేస్తున్న లోకో రన్నింగ్ సిబ్బందికి ఇన్సెంటివ్‌ను మంజూరు చేయాలని, వరుసగా రెండు రాత్రులు పని చేస్తూ, 46 పనిగంటలు దాటి విధులు నిర్వహిస్తున్న రన్నింగ్ సిబ్బందికి తక్షణం హెడ్‌క్వార్టర్స్‌కు రప్పించి ఉపశమనం కల్పించాలని, హెడ్ క్వార్టర్స్‌లో 16 గంటల విశ్రాంతి తీసుకున్న సిబ్బందికి కాల్ బుక్ పంపించాలని, రైలింజన్, లోకోలలో అవసరమైన యాంత్రిక, సాంకేతిక పరికరాలను తదితర వాటిని కల్పించాలని, రైలింజన్లలో లోకో క్యాబ్‌లలో సిసి కెమెరాల ఏర్పాటును తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో అఃల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోషియేషన్ గుంతకల్లు డివిజనల్ కమిటీ సభ్యులు, వివిధ బ్రాంచిల నుంచి తరలి వచ్చిన అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎఐఎల్‌ఆర్‌ఎస్ఎ నేతలు

# రసవత్తరంగా అమరావతి రాజధాని రాజకీయాలు

## తాడికొండ బరిలో మాజీ హోం మంత్రి సుచరిత!

**సచివాలయం, జనవరి18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుంచి రాజధాని అమరావతిలోని తాడికొండ నియోజకవర్గంలో రాజకీయ ఎత్తుగడలు రసవత్తరంగా ఉన్నాయి. టీడీపీ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ 2009 నుంచి నియోజవ కర్గంలో బలమైన నేతగా పాతుకుపోవడంతో పాటు అమరావతి రాజధాని అంశం టీడీపీకి కలిసివస్తుందని టీడీపీ అదిష్టానం గెలుపుపై ధీమాగా ఉంది. ఇదిలా ఉంటే 2019 ఎన్నికల్లో తాడికొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉండవల్లి శ్రీదేవి సొంత పార్టీని విభేంధించి ప్రతిపక్ష పార్టీతో చేయి కలపడంతో పాటు విస్తృతంగా టీడీపీ ప్రచార సభల్లో పాల్గొంటున్న విషయం పాఠకులకు విధితమే. ఈ తరుణంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే విషయంలో గత కొంతకాలంగా తర్జనబర్జనలు పడుతూ ఎట్టకేలకు మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితను తాడికొండ నియోజకవర్గ ఇన్ఛార్జిగా ప్రకటించారు. గతంలో టీడీపీ ఎమ్మెల్సీగా ఉన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి వైకాపా తీర్థం పుచ్చుకున్న కొంత కాలానికి తాడికొండ సమన్వయకర్తగా డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను నియమించారు. ఈ క్రమంలో అధికారపార్టీలో ఉన్న విభేదాలు భగ్గుమన్న నేపథ్యంలో సమన్వయకర్తగా కత్తెర సురేష్ కుమార్‌ను నియమించారు. అయినప్పటికీ ఆ పార్టీ అధినేత సీఎం జగన్ సర్వేల్లో కత్తెర సురేష్‌కు సానుకూలంగా లేకపోవడంతో మరోసారి అదిష్టానం ఆలోచనలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే పదవిని వదులుకుని జగన్ వెంటే నడిచిన మేకతోటి సుచరిత పేరు తెరపైకి వచ్చింది. రాష్ట్ర హోంమంత్రిగా పనిచేసిన సమయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపవడంతో పాటు రాజధాని తుళ్లూరు మండల పరిధిలో సామాజికవర్గాల మధ్య విభేధాలు తలెత్తిన నేపథ్యంలో ఈ అంశాన్ని స్వయంగా పర్యవేక్షించి సద్దుమణిగేలా చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు చేపట్టడం ఆమెకు కలిసివచ్చింది. మరి ముఖ్యంగా రాజధాని అమరావతి ఉద్యమ మహిళలు తలపెట్టిన న్యాయస్థానం -దేవస్థానం ర్యాలీలో పోలీసులు వ్యవహరించిన తీరును సైతం ఆమె ఖండించడంతో అమరావతి ప్రాంతంలో ఆమెకు కొంత సానుభూతి ఉంది. ఆమె స్వగ్రామం తాడికొండ నియోజకవర్గ పరిధిలోని ఫిరంగిపురం కావడంతో పాటు మండల జెడ్పీటీసీగా రాజకీయ అరంగేట్రం చేసి ప్రజల మన్ననలు పొందారు.

# వైఎస్సార్సీ నాల్గవ జాబితాలో ఇద్దరు అభ్యర్థుల పేర్లు ఖరారు

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో** రాబోయే ఎ న్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసేందుకు వీలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మడకశిర నియోజకవర్గానికి ఈరె లక్కప్ప, శింగనమల నియోజకవర్గానికి ఎం.వీరాంజనేయులు పేరును ఖరారు చేస్తూ గురువారం రాత్రి వైసీపీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించింది. నాల్గవ జాబితాలో ఇద్దరు సిట్టింగ్ ఎంఎల్ఏలను కాదని కొత్తవారికి ఇవ్వడం గమనార్హం. మడకశిర ఎంఎల్ఏ డాక్టర్ తిప్పేస్వామిని పక్కన పెట్టి నియోజకవర్గ సమన్వయకర్తగా ఈరె లక్కప్పను నియమించారు. ఈరె లక్కప్ప మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండల కేంద్రంలో గల పంచాయతీకి మాజీ సర్పంచ్‌గా పనిచేశారు. పల్లెలో మంచి వ్యక్తిగా వైసీపీ కార్యకర్తగా ఉన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎంఎల్ఏ స్థాయికి బరిలోకి దిగేందుకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఈరె లక్కప్పకు అవకాశం రావడంతో ఆ ప్రాంత వైసీపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల్లో ఎలా రాణిస్తారో అని కూడా గుడిబండ వాసుల్లోచర్చ వుంది. శింగనమల సిట్టింగ్ ఎంఎల్ఏ జొన్నలగడ్డ పద్మావతి టికెట్‌కోసం గట్టిగా పట్టుపట్టినప్పటికీ శింగనమల స్థాన ంలో కూడా నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఎం.వీరాంజనేయులును నియమించారు.

# క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్

## సింగిల్స్‌లో ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** భారత్‌లోజరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో భారత స్టార్‌షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత పొందాడు. గురువారం ముగిసిన పురుషుల సింగిల్స్ రెండోరౌండ్‌లో ప్రణయ్ 20-22,21-14, 21-14 తేడాతో భారత్‌కే చెందిన ప్రియాంశు రజావత్‌ను



ఓడించాడు. తొలిసెట్‌లో ధాటిగా ఆడిపైచేయి సాధించిన రజావత్ ఆ తర్వాత తేలిపోయాడు. ప్రణయ్ వరుస రెండు సెట్లు గెలిచి క్వార్టర్స్‌కు దూసుకువెళ్లాడు. ఇక పురుషుల రెండో రౌండ్‌లో భారత స్టార్ షట్లర్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు 21-14, 21-15తేడాతో యంగ్ పోహాన్ లుచింగ్ యావో(తైవాన్)లపై విజయం సాధించారు. రెండుసెట్లలోనూ దూకుడుగా ఆడిన సాత్విక్‌చిరాగ్‌లు ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశమివ్వకుండా గేమ్‌ను సొంతంచేసుకుని క్వార్టర్స్‌కు చేరారు. అంతకుముందు పురుషుల సింగిల్స్‌లో థాయిలాండ్ స్టార్‌ప్లేయర్ కున్లావత్ వితిద్సరన్ 21-16,20-22, 21-23 తేడాతో హాంకాంగ్:కు చెందిన లీచెక్‌యీచేతిలో ఓడిపోయాడు. మరోమ ్యాచ్‌లో మూడో సీడ్ లిషి ఫెంగ్ ఛూఐనా క్రీడాకారిణి 14-21, 21-13, 9-21 తేడాతో అన్‌సీడెడ్ ప్లేయర్ జపాన్‌కు చెందిన కోకి వటనబె చేతిలో ఓడిపోయాడు.



# మరో రెండు పొట్టికప్‌లు షురూ

## నేటినుంచి ఐఎల్‌టి20, బిపిఎల్20

**న్యూఢిల్లీ:** పొట్టిక్రికెట్ అభిమానులకు మంచి మజా ఇచ్చేందుకు కొన్ని దేశాల ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నాయి. టి20 ప్రపంచకప్‌కు ముందుఅన్ని జట్లకు సన్నాహకంగా జరిగే లీగ్‌క్రికెట్ ఇప్పటికే షురూ అయింది. తాజాగా మరో రెండు లీగ్‌లు శుక్రవారం నుంచి మొదలవుతున్నాయి. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్ వేదిగా రేపటినుంచి ఇంటర్నేషనల్ లీగ్ టి20తోపాటు బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌ప్రీమియర్ లీగ్‌లు మొదలవుతాయి. ఇప్పటికే ఆస్ట్రేలియాలో బిగ్‌బాష్ లీగ్, దక్షిణాఫ్రికాలో ఎస్20ద్వారా పొట్టిక్రికెట్ అభిమానులకు టి20 వినోదం అందుతుంటేరేపటి నుంచి మరింతగా డోస్ పెరుగుతుంది. అరబ్బుల అడ్డా యుఎఇ, అబూదాబి, షార్జాలు వేదికగా ఐఎల్‌టి20 మొదలవుతోంది. మొత్తం 34 మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఈ లీగ్‌లో ఇది రెండోసీజన్. ఆరుఫ్రాంచైజీలు ఉన్న ఈ లీగ్‌సైతం మినీ ఐపిఎల్ వంటిదే ఆరింటిలో నాలుగు ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్, అబూదాబి నైట్‌రౌఇడర్స్, దుబాయ్‌కానయపిటల్స్, గల్ఫ్‌జెయింట్స్ భారత వ్యాపారులకు చెందినవే. గల్ఫ్‌జెయింట్స్ ఆదానిఫ్రాంచైజీ విజేతగా నితలిచిన ఈ సీజన్‌లో ఈసారి పలువురు అంతర్జాతీయ స్టార్‌క్రికెటర్లు వస్తున్నారు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్‌ప్రకటించిన డేవిడ్ వార్నర్‌తోపాటు కివీస్‌పేసర్‌ట్రెంట్ బౌల్ట్, విండీస్ వీరులు సునీల్‌నరైన్, ఆండ్రీ రసెల్, డ్వేన్‌బ్రావో, హెట్మెయిర్, మార్టిన్‌గప్టిల్ వంటి వాళ్లు రానున్నారు. 19నుంచి ఫిబ్రవరి 17వరకూ ఈలీగ్‌లోని మ్యాచ్‌లు దుబాయిలో 15, అబూదాబిలో 11, షార్జాలో ఎనిమిది మ్యాచ్‌లు జరుగుతాయి. రాత్రి 8 గంటలనుంచి మ్యాచ్‌లు మొదలవుతాయి. జీఛానెల్‌లో ఈ ప్రసారాలువస్తున్నాయి. ఇక పదోసీజన్‌గా బంగ్లాప్రీమియర్‌లీగ్ బిపిఎల్19నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ సాగుతాయి. ఏటుజట్లు వస్తునాననయి.పాక్‌ప్లేయర్ బాబర్ ఆజమ్ వంటి స్టార్‌లు ఉన్నారు. ఖుల్నా టైగర్స్, దర్దంతో డాకా, కొమిలి యా విక్టోరియన్స్,ఛతోగ్రామ్ ఛాలంజెర్స్, సిఫ్లట్ స్ట్రైకర్స్, ఫార్చూన్ బారిస్వల్, రంగాపూర్‌రైడర్స్ పోటీల్లో ఉనాననయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న ఎస్‌ఎ20, ఐఎల్టీ ముగిసాకా మరికొందరు ఆటగాళ్లు బిపిఎల్‌కు వస్తారు.

# అఫ్ఘాన్‌కెప్టెన్ సమ్మతితోనే రోహిత్ రెండోసారి బ్యాటింగ్

## ఇంతకూ రిటైర్ట్ హార్ట్ అయినట్లా లేక రిటైర్డ్ నాటౌటా?




**బెంగళూరు:** భారత్ ఆఫ్ఘన్ జట్లమధ్య బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగినమూడో టి20 మ్యాచ్ అత్యంత నాటకీయంగా ముగిసింది. రెండుసార్లు సూపర్ ఓవర్‌కు దారితీసిన ఈమ్యాచ్‌లో భారత్ అద్వితీయమైన విజయం సాధించింది. తొలిసూపర్‌ఓవర్‌లో రోహిత్‌శర్మ అజ్మతుల్లావేసిన ఓవర్‌లో రెండు భారీ సిక్సర్లు బాది ఆరోబంతికిక్రీజును వదిలేసాడు. ఆ సమయంలోరింకూసింగ్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రోహిత్ ఎందుకు బయటకు వెళ్లాడు? రోహిత్ రిటైర్డ్ హార్ట్‌గా ఔట్ అయ్యాడా? అలా వెళ్తే రెండోసారి ఎందుకు బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇంతకూ నిబంధనలు ఏమిటి? అన్న చర్చసాగుతోంది. 17 పరుగులుచేయాల్సి ఉండగా మొదటి సూపర్‌ఓవర్‌లో భారత్ ఐదు బంతుల్లో 15పరుగులుచేసింది.చివరి బంతికి రెండు సింగిల్స్ తీయాల్సి ఉంటే అలిసిపోయిన హిట్‌మ్యాన్ పెవిలియన్‌కు చేరాడు. అయితే ఇది రిటైర్డ్ ఔట్, రిటైర్డ్ నాట్‌ఔట్ అనేది క్లారిటీలేదు. కానీ రోహిత్ రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చాడు. ఐసిసి రూల్స్‌ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ సూపర్ ఓవర్‌లో ఔట్ అయితే తర్వాత సూపర్‌ఓవర్‌లో బ్యాటింగ్‌కు రావడానికి ఆస్కారం లేదని ఉంది. ఇక్కడ డిస్మిస్ అనేదే కీలకం. అయితే రోహిత్‌ఔట్ కాలేదు.టీమిండియా హెడ్‌కోచ్ ద్రావిడ్ తోపాటు ఇతరనరకికెట్‌పండితులు రోహిత్‌నిర్ణయాన్ని రిటైర్డ్ ఔట్‌గానే పిలుస్తున్నారు.ఇక క్లాజ్ 25.4.2 ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ గాయం లేదా అస్వస్థతకారణంగా క్రీజును వదిలితే తిరిగి మరో సూపర్‌ఓవర్‌లోనూ బ్యాటింగ్‌కు రావచ్చు. అలాకాకుండా ఆ బానయటర్‌రిటైర్‌నడ నాటౌట్‌గానే పరిగణిస్తారని ఉంది. అయితేప్రత్యర్థి జట్టు సారధి సమ్మతితోమళ్లీ బ్యాటింగ్‌కు రావచ్చు అనికూడా ఉంది. ఈప్రకారం రెండోసారి రోహిత్ ఆఫ్ఘన్‌సారధి ఇబ్రహీం జద్రాన్ సమ్మతితోనే వచ్చాడని స్పష్టం అవుతోంది.



# డీప్‌ఫేక్ విడియోపై సచిన్ ఫిర్యాదు!

**ముంబయి:** సెలబ్రిటీల డీప్‌ఫేక్ విడియోలు ఆందోళన కలిగిస్తున్నాయి. మాస్టర్ బ్లాస్టర్‌సచిన్ టెండల్కూర్‌కు సంబంధిం చిన డీప్‌ఫేక్ విడియో ఇటీవల నెట్టింట్లో వైరల్ అయింది. ఈ వ్యవహారంలో ఒక గేమింగ్‌కంపెనీ యజమానిపై ముంబయి పోలీసులు కేసులునమోదుచేసారు. ప్రముఖ నటి రష్మిక డీప్‌ఫేక్ విడియోసంచలనం కలిగించింది ఆ తర్వాత ఎంతో మంది సెలబ్రిటీలు ఈ టెక్నాలజీ బాధితులయానయరు. సినీప్రముఖులు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. తాజా సాంకేతికతను వినియోగించుకుని కొందరు సచిన్ టెండూల్కర్ డీప్‌ఫేక్‌ను సృష్టించారు. స్కై వార్డ్ ఏవియేటర్ క్వెస్ట్ అనే గేమింగ్ యాప్‌కు సచిన్‌ప్రచారంచేస్తున్నట్లు అందులో ఉంది. అయితే ఈ విడియోలో ఉన్నది తాను కాదంటూ వివరణ ఇచ్చారు. టెక్నాలజీని విచ్చలవిడిగా దుర్వినియోగంచేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సచిన్ పిఎ ముంబయి క్రైమ్ బ్రాంచ్‌పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈ వ్యవహారంలో తాజాగా ఈ గేమింగ్‌కంపెనీయజమానిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

## ఫిబ్రవరిలో ఎఫ్ఐఎమ్

# వరల్డ్ చాంపియన్‌షిప్

### తొలిసారిగా పాల్గొంటున్న ఐఎన్‌డిఇ రేసింగ్ టీం

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** ఎఫ్ఐఎమ్ వరల్డ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొదటిసారిగా ఓభారతీయ రేసింగ్ టీమ్ పాల్గొనబోతుంది. హైదరాబాద్‌కు చెందిన కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ ఈజట్టును సొంతం చేసుకుని తొమ్మిదేళ్ల కాలానికి ఒప్పందం చేసుకుంది. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌డిఈ జట్టును ప్రకటించింది. ఇండి రేసింగ్ నుంచి ఐశ్వర్య, సాంద్రా గోమెజ్‌లు రైడ్ చేయనున్నారు. ఈసందర్భంగా రేసింగ్ వ్యవస్థాపకులు అబిషేక్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్‌పై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇండి రేసింగ్ ప్రారంభంతో రేస్‌ట్రాక్‌లో మాత్రమే కాకుండా సుస్థిరత్వం, లింగసమానత్వం, వినూత్నత స్ఫూర్తిని ప్రోత్సహించడంలో కొత్త పుంతలు తొక్కలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. భారతదేశం యొక్క మొట్టమొదటి గ్లోబల్ మోటార్ స్పోర్ట్స్‌టీమ్‌ను స్థాపించడం ద్వారా కొత్తతరం భారతీయ రైడర్‌లను ప్రేరేపించాలని అనుకుంటున్నామన్నారు. రేసర్ ఐశ్వర్య ప్రిస్సే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహించడం, వారిని గర్వపడేలా చేసే లక్ష్యంలో భాగస్వామ్యం కావడం ఒక ప్రత్యేక అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.కాగా ఈరేసింగ్ ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్‌లాండ్‌లలోని ట్రాక్‌లను అధిగమించి ,భారతదేశానికి చేరుకోవడంతో ముగుస్తుంది.

# రడుకాను, రిబాకినాకు షాక్

## రెండో రౌండ్‌లోనే ఓటమి



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ రెండో రౌండ్‌లోనూ పస్టార్ ప్లేయర్లకు షాకులు తప్పడంలేదు. గత ఏడాది మూడు సర్జరీలతర్వాత కొదినదరోజులకే టెన్నిస్ రాకెట్‌పట్టుకున్న బ్రిటన్ స్టార్ ప్లేయర్ ఎమ్మా రడుకానుతోపాటు గత ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ రన్నరప్ రిబాకినాలా పోరాటం రెండోరౌండ్‌లోనే ముగిసింది. మెల్‌బోర్న్‌లోని షోకోర్ట్ 2 వేదికగా ముగిసిన మహిళల సింగిల్స్ రెండోరౌండ్‌పోరులో రడుకాను, 4-6, 6-4, 4-6 తేడాతో చైనాకు చెరందిన యఫన్ వాంగ్‌చేతిలో ఓటమి చవిచూసింది. ఆట జరుగుతున్నంతసేపు రడుకాను అలిసిపోయినట్లు కనిపించింది. రెండోరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. గత ఏడాది మహిళల సింగిల్స్ రన్నరప్ కజకిస్తాన్‌క్రీడాకారిణి రిబాకినా పోరాటంకూడా రెండోరౌండ్‌లోనే ముగిసింది. మరో స్టార్‌ప్లేయర్ పోలండ్ సంచలనం టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌మాత్రంమూడో రౌండ్‌కు చేరింది. రాడ్‌లీవర్ ఎరీనాలోజరిగిన మ్యాచ్‌లో గత సీజన్ రన్నరప్ రిబాకినా 4-6,6-4,6-7 తేడాతో రష్యాకు చెందిన అన్నా బిల్కినోవాచేతిలో ఓడింది. గ్రాండ్‌స్లామ్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘ బ్రేక్‌గా సాగిన ఈమ్యాచ్‌లో రిబాకినాకు షాక్ తప్పలేదు. రెండు గంటల 46 నిమాషాలపాటు సాగిన ఈపోరులో రిబాకినా బిల్కినోవా ఢీ అంటే ఢీ అన్నట్లుగా పోరాడినా చివరికి కజకిస్తాన్ అమ్మాయికి ఓటమి తప్పలేదు.


# జైస్వాల్,పటేల్‌ల దూకుడు

## ఐసిసి ర్యాంకుల్లో టాప్‌టెన్‌లో చోటు

**దుబాయి:** ఐసిసి తాజాగా విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తాచూపించారు. బ్యాటింగ్‌లోయశస్విజైస్వాల్, బౌలింగ్‌లో అక్షర్‌పటేల్ టాప్‌పదిలోకి దూసుకువచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌తో రెండో టి20లో మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభించిన యశస్వి ఏడుస్థానాలు మెరుగుపడి ఆరోస్థానానికి రాగా ఇదే సిరీస్‌లో విశేషంగా రాణించిన అక్షర్‌పటేల్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకి ఐదోప్లేస్‌కు చేరాడు.ఆఫ్ఘన్ సిరీస్‌లో ఆడనప్పటికీసూర్యకుమార్‌యాదవ్ టాప్‌ప్లేస్‌ను కాపాడుకోగా ఆఫ్ఘన్ సిరీస్‌కు దూరమైన రుతురాజ్ ఓస్థానం కోల్పోయి తొమ్మిదోప్లేస్‌కు చేరాడు. ఆ జాబితాలో ఫిలిప్ సాల్ట్, మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజమ్, ఎయిడెన్ మార్క్‌రమ్‌రెండునుంచి ఐదుస్థానాల్లో నిలిచారు.బౌలింగ్‌ఫరంగాచూస్తే ర్యాంకింగ్స్‌లో అక్షర్‌పటేల్ ఎఫెక్ట్‌సహచర బౌలర్ రవిబిష్ణోయ్‌పై పడింది. ర్యాంకింగ్‌లో బిష్ణోయ్ ఏకంగా నాలుగుస్థానాలు పడిపోయి ఆరోప్లేస్‌కు చేరాడు. జింబాబ్వే సిరీస్‌లో రాణించిన లంకబౌలర్లు హసరంగ తీక్షణ ఒకటిరెండుస్థానాలు మెరుగుపరచుకుని సంయుక్తంగా మూడోస్థానానికి వచ్చారు. అదిల్‌రషీద్ అగ్రస్థానంలో ఉంటే అకీల్ హొసేన్ ఓస్థానం మెరుగు పడి రెండోస్థానానికి చేరాడు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మరోసారి అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ఓ దశలో 900 పాయింట్ల మేర నష్టపోయిన సెన్సెక్స్ తర్వాత మళ్లీ కొంత కోలుకుంది. సెన్సెక్స్ 300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ 21,450పాయింట్ల స్థాయి దిగువన ముగిసింది. క్రితం ముగింపు 71,500.76 పాయింట్లతో పోలిస్తే 400 పాయింట్లకుపైగా నష్టపోయి 71,018.86 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 313.90 పాయింట్లు నష్టపోయి 71,186.86 పాయింట్లు వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 109.70 పాయింట్లు నష్టపోయి



21,462.25 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 2 పైసలు బలపడి రూ.83.12 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 78.29 డాలర్లు ఉండగా, బంగారం ఔన్స్ ధర దర 2011 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పసిడి నిల్వల్లో అమెరికా టాప్..నెదర్లాండ్స్ లాస్ట్

## టాప్ పది దేశాల్లో తొమ్మిదోస్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఏ దేశంలో అయినా సరే ఖజానాలో బంగారం నిల్వలు ఎక్కువ ఉన్నాయంటే ఆ దేశం ఆర్థిక స్థిరత్వానికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతిదేశం కూడా ఎంతోకొంత బంగారం నిల్వచేస్తుంటాయి. వీలున్నప్పుడల్లా వాటిని పెంచుతుంటాయి. దేశ కరెన్సీ విలువను కూడా బంగారం నిల్వలు ప్రభావితంచేస్తాయి. సురక్షితమైన పెట్టుబడి సాధనంగానూ దీన్ని పరిగణిస్తారు. అత్యధిక బంగారం నిల్వలు ఉన్న దేశాల జాబితాను ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసింది. అమెరికాలో అయితే 8133.46 టన్నులు బంగారం ఉంది. వాటి విలువ 4,89,133.74 మిలియన్ డాలర్లుగా ఉంది. జర్మనీలో అయితే 3352.65 టన్నులు కాగా విలువలు 2,01,623.07 మిలియన్ టన్నులుగా చెపుతున్నారు. ఇటలీలో అయితే 1,47,449.64 మిలియన్ డాలర్ల విలువైన 2451.84 టన్నుల బంగారం ఉంది. అలాగే ఫ్రాన్స్‌లో 1,46,551.80 మిలియన్ డాలర్ల విలువైన 2436.88 టన్నులు పసిడి నిల్వలుంటే రష్యాలో 1,40,287.50 మిలియన్ డాలర్ల విలువైన 2332.74 టన్నుల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. చైనాలో అయితే 1,32,795.43 మిలియన్ డాలర్ల విలువైన



21.91.53 టన్నుల బంగారంఉంది. స్విట్జర్లాండ్‌లో 62,543.91 మిలియన్ డాలర్ల విలువైన 1040 టన్నుల బంగారం ఉంటే జపాన్‌లో 50,875.51 మిలియన్ డాలర్ల విలువైన 845.97 టన్నుల బంగారం ఉంది. ఇక భారత్‌పరంగా చూస్తే 48,157.71 మిలియన్ డాలర్ల విలువైన 800.78 టన్నుల బంగారు నిల్వలున్నాయి. నెదర్లాండ్స్‌లో 36,832.02 మిలియన్ డాలర్ల విలువైన 612.45 టన్నుల బంగారం ఉంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో ఉంటే చిట్టచివరి రెండు స్థానాల్లో భారత్ నెదర్లాండ్స్ ఉన్నాయి. ఆర్థిక స్థిరత్వం పెరగాలంటే ఇలాంటి దేశాల్లో బంగారం నిల్వలను కూడా సమృద్ధిగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ఆర్థికరంగ నిపుణులు సూచిస్తున్నారు.

# ఐపిఒకు స్విగ్గీ కసరత్తు..!

**బెంగళూరు, జనవరి 18:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒకు రానున్నది. ఇందుకోసం సెబీకి దరఖాస్తు చేసేందుకు కసరత్తులు చేస్తోంది. బహుశా మార్చి ఏప్రిల్ నెలల్లోనే ఐపిఒకు రావచ్చన్నది అంచనా. అయితే ఎంతమేర ఐపిఒ ఉంటుందన్నది మాత్రం స్పష్టం చేయలేదు. ఐపిఒతోపాటు ఆఫర్‌ఫర్‌సేల్, కొత్తగా ఇష్యూ వంటివి కూడా ఉంటాయి. అలాగే డిఆర్‌హెచ్‌పి, ఆర్‌హెచ్‌పి ఫైలింగ్‌కు ముందే ప్రతి ఐపిఒ ప్లేస్‌మెంట్ కూడా తీసుకోవచ్చని అంచనా. స్విగ్గీలో వినియోగరంగ ఇంటర్నెట్ దిగ్గజం ప్రోసస్ 32శాతం వాటాలు కలిగి ఉంది. అంతేకాకుండా ఈ ఇష్యూద్వారా తన వాటాలను కూడా లిక్విడేట్ చేయవచ్చని అంచనా. అమెరికా కేంద్రంగా ఉన్న ఇన్వెస్కో ఇంక్, స్థానికంగా బుండి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థ స్విగ్గీ మాతృకగా ఉంది. ఇటీవలే ఈ సంస్థ నుంచి మరోసారి నిధుల సమీకరణ కూడా చేపట్టింది. స్విగ్గీ ఫుడ్ డెలివరీ వ్యాపారం లాభాలదిశగా ఉందని సిఇఒ శ్రీహర్ష మాజేటి వెల్లడించారు. కంపెనీ ప్రారంభించిన తొమ్మిదేళ్లలోనే లాభాలదిశగా ఉంది. ప్రపంచంలోని ఫుడ్ డెలివరీ సంస్థల్లో స్విగ్గీ కూడా ఒకటిగా నిలిచింది.




# 'బోయింగ్' విమానాలకు ఆకాశ ఎయిర్ ఆర్డర్

**ముంబై, జనవరి 18:** పౌరవిమానయాన రంగంలోకి నూతనంగా అడుగుపెట్టిన 'ఆకాశ ఎయిర్' తన సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే తాజాగా 150 'బోయింగ్ 737 మ్యాక్స్' విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో కంపెనీ ఈ విషయాన్ని ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. 'మాక్స్ 10, 'మాక్స్ 8-200' శ్రేణి విమానాల కోసం తాజా ఆర్డర్ చేసినట్లు పేర్కొంది. కాగా 2021లో ఆకాశ ఎయిర్ 72 బోయింగ్ 737 మాక్స్‌లను బుక్ చేసుకుంది. గతేడాది మరో నాలుగింటికి ఆర్డర్ ఇచ్చింది. ఈ మొత్తంలో ఇప్పటికే 22 విమానాలను బోయింగ్ డెలివరీ చేసింది. ఇప్పుడు అదనంగా మరో 150 లోహ విహంగాల కొనుగోలుకు సిద్ధమైంది. తాజా ఆర్డర్‌తో కలిసి మొత్తం విమానాల సంఖ్య 226కు చేరనుంది. రానున్న ఎనిమిదేళ్లలో వీటి డెలివరీలను అందుకోనున్నట్లు కంపెనీ వెల్లడించింది. 2022లో ఆకాశ ఎయిర్ తన సేవలను ప్రారంభించింది. ప్రస్తుతం విమానయాన రంగంలో దీని మార్కెట్ వాటా 4శాతంగా ఉంది. ఇప్పటివరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఈ సంస్థ, త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు లభించాయి. నిబంధనల ప్రకారం కనీసం 20 విమానాలు నడిపే ఎయిర్‌లైన్‌కే అంతర్జాతీయ కార్యకలాపాలు ప్రారంభించడానికి అనుమతి లభిస్తుంది. ఈ యేడాదిలోనే దోహా, రియాద్‌కు తొలి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ఆకాశ ప్రణాళికలు చేస్తోంది.

# 20 నెలల గరిష్టానికి ఎల్ఐసి

**ముంబై, జనవరి 18:** ప్రభుత్వ యాజమాన్యంలోని ఎల్ఐసి సంస్థ ప్రపంచంలోని టాప్-5 ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటిగా ప్రస్తుతం కొనసాగుతోంది. ఐపిఒగా మార్కెట్లోకి అనేక అంచనాలతో వచ్చిన ఇన్సూరెన్స్ దిగ్గజం ఆ తర్వాత ఇన్వెస్టర్ల సొమ్మును నిండా ముంచి కొంత నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇదంతా అధిక వ్యాల్యుయేషన్ల వల్లే జరిగిందని తర్వాత తెలిసింది. కానీ ఇప్పుడు మాత్రం పెట్టుబడిదారులకు మంచి సమయం వచ్చిందని చెప్పుకోవచ్చు. గడచిన రెండు నెలలుగా ఎల్ఐసి స్టాక్ భారీగా పెరిగింది. ఈ కాలంలో షేరు ధర దాదాపు 45శాతం పెరిగి రూ.615 నుంచి రూ.893కి చేరుకుంది. అలాగే గత మంగళవారం స్టాక్ తొలిసారిగా బిఎస్ఇలో రూ.900 మార్క్‌కు చేరింది. దాదాపు 20 నెలల తర్వాత ఈ స్థాయికి షేర్ ధర చేరుకుంది. చాలా కాలం తర్వాత స్టాక్ గరిష్టాలకు చేరుకోవడంతో చాలా మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో షేర్ ధర స్వల్పంగా క్షీణతను నమోదు చేసింది. చాలా కాలంగా నష్టాలతో నిరాశకు గురైన పెట్టుబడిదారులకు ప్రస్తుత ర్యాలీలో మంచి ఊరట లభించింది. ప్రస్తుతం కంపెనీ ఈక్విటీ షేర్ల మార్కెట్ విలువ దాదాపు రూ.5.60 లక్షల కోట్లకు చేరుకుంది. దీంతో భారతదేశంలోని అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఎల్ఐసి 10వ స్థానానికి చేరుకుంది. ఎస్‌బిఐ తర్వాత విలువైన ప్రభుత్వ సంస్థగా కొనసాగుతోంది.




# ఇండస్ ఇండ్ బ్యాంకు నిరకలాభం రూ.2301 కోట్లు

**ముంబై, జనవరి 18:** ప్రైవేటు రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకు త్రైమాసిక ఫలితాల్లో నికరలాభం 17.2 శాతం పెరిగినట్లు ప్రకటించింది. అక్టోబరు డిసెంబరు కాలానికిగాను 2301 కోట్ల నికరలాభాలు ఆర్జించినట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. మార్కెట్ నిపుణులు మాత్రం రూ.2277 కోట్ల వరకూ రావచ్చని అంచనా వేసారు. అయితే నిపుణుల అంచనాలను సైతం అధిగమించి బ్యాంకు మంచి పనితీరు చూపింది. నికర వడ్డీ అదాయం కూడా 17.8శాతం పెరిగి రూ.5295 కోట్లకు చేరింది. నికరలాభాలు రూ.2301 కోట్లుకాగా స్థూల నిరర్థక ఆస్తులు 1.92శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో 1.93శాతం నుంచి స్వల్పంగా తగ్గాయి. అలాగే నికర నిరర్థక ఆస్తులపరంగా 0.57శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో చూస్తే 0.57శాతంగా ఉంది. వీటిలో ఎలాంటి మార్పులు లేవు. అయితే బ్యాంకు ఆర్థిక పరిపుష్టి మాత్రం పెరుగుతున్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. మార్కెట్లు ముగిసిన తర్వాత ఆర్థిక ఫలితాలు వెలువడటంతో బ్యాంకు షేర్లపై పెద్దగా ప్రభావం చూపించలేదని తెలుస్తోంది.




# వాణిజ్యం

## 6 లక్షల టిసిఎస్ టెక్కీలకు అప్‌డేట్..

**న్యూఢిల్లీ, జనవరి 18:** గడచిన కొన్ని నెలలుగా దేశంలోని టెక్ ఉద్యోగులు అనేక ఆందోళనలను ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి వ్యాపారాల్లో వస్తున్న నూతన మార్పులు దీనికి కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెద్ద సంచలనంగా మారిపోయింది. ఇప్పటికే ఇది అనేక రంగాల్లో ఉద్యోగుల కోతలను ప్రేరేపిస్తూ భయాలను పెంచుతోంది. ప్రస్తుతం టెక్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు దీనిని ముఖ్యమైన ఆయుధంగా వాడుకుంటున్నాయి. మార్కెట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీలో అనుభవం ఉన్న పరిమిత సంఖ్యలో నైపుణ్యం కలిగిన కార్మికులు ఉండడం వల్ల భారతీయ ఐటి కంపెనీలు ఈ




రంగంలో ఎక్కువ ప్రాజెక్టులను చేపట్టలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ పరిస్థితిలోఇండియాలోని అతిపెద్ద ఐటిసేవలు, సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారుగా ఉన్న టాటాలకు చెందిన టిసిఎస్ తన 5 లక్షలకుపైగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు టెక్ పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పని చేసే అవకాశాన్ని కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ వద్ద పనిచేస్తున్న టెక్కీలకు తగిన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి వెల్లడించారు. ఇటీవలి మూడవ త్రైమాసిక ఫలితాలను విశ్లేషిస్తే డిసెంబర్ ముగిసేనాటికి టెక్ దిగ్గజం వద్ద మొత్తంగా 6,03,305మంది ఉద్యోగులు ఉన్నారు. జనరేటివ్ ఏఐ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. దీనికితోడు అప్లికేషన్ ప్రాంతాలు చిన్నవిగా ఉన్నాయి. ప్రస్తుతం 250 ఉత్పాదక ఏఐ ప్రాజెక్ట్‌లపై పనిచేస్తున్నట్లు టిసిఎస్ కొన్ని నెలల కిందట ప్రకటించింది. భవిష్యత్తులో ఏఐ అవసరాలకు అధిక డిమాండ్ ఉండే అవకాశం ఉన్నందున టిసిఎస్ ఇప్పుడు ఈ టెక్నాలజీపై పెట్టుబడి పెడుతోంది. టిసిఎస్ ఏఐ డాట్ క్లౌడ్ డివిజన్ ప్రెసిడెంట్ శివ గణేశన్ మాట్లాడుతూ ఉద్యోగులను ఏఐ నైపుణ్యంతో సన్నద్ధం చేయడంతోపాటు సరైన కంపెనీలతో భాగస్వాములుగా మార్చడం ఈ ప్రయాణంలో తొలి అడుగన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.